ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 మహబూబాబాద్
శనివారం 5, ఆగస్టు 2017



రాష్ట్రంలో నియంతృత్వ పాలన



కొత్తగూడలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న దొంతి మాధవరెడ్డి, బలరాంనాయక్

- హామీలను విస్మరిస్తున్న సీఎం కేసీఆర్
- అమలు మాటెత్తితే బెదిరింపులు
- కేటీఆర్ కోసమే నేరెళ్ల దళితులపై దాడులు
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి, కేంద్ర మాజీ మంత్రి బలరాం

వివరాలు : 2లో..

మహబూబాబాద్ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు



వరాల తల్లీ.. నమోస్తుతే..

పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ

ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

- ఆలయాలు, ఇళ్లలో ప్రత్యేక పూజలు
- మహిళలకు అత్యంత ప్రీతికరమైన రోజు
- ముత్తయిదువులకు వాయినాలు
- శ్రావణమాసంలో పవిత్ర దినం

వివరాలు : 2లో..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ప్రతీ ఏటా శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అమ్మవారిని పూజిస్తే సకల సౌభాగ్యాలతో పాటు అష్ట ఐశ్వరాలతో తులతూగుతారని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా మహిళలు మంగలగౌరీ దేవి వ్రతం చేస్తే పతి(భర్త) ఆయుష్షు పెరుగుతుందని నమ్మకం. దీంతో అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి మురిసిపోయారు.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మొక్కల పెంపకంతోనే కాలుష్య నివారణ
- తెలంగాణ రాష్ట్ర ఖాదీ గ్రామీణ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ జాహీద్

వివరాలు : 15లో..

తుపాకీతో వ్యక్తిని కాల్చిన కేసులో..

ఆరుగురు నిందితుల అరెస్టు

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

వివరాలు : 8లో..



గ్రామాలన్నీ వనాలుగా మారాలి

- గొర్రెల యూనిట్లు విక్రయిస్తే క్రిమినల్ కేసులు
- సొసైటీని బ్లాక్ లిస్ట్‌లో పెడతాం
- కలెక్టర్ ప్రీతిమీనా

వివరాలు : 20లో..

కురవి మండలం కందికొండలో హరితహారం మొక్కలు నాటుతున్న కలెక్టర్ ప్రీతిమీనా

పైన అద్భుతం.. కింద అధమం...

- కోటి రూపాయలు పెట్టినా ప్రయోజనం సున్నా
- వరదనీటికి తడుస్తున్న సరుకులు
- కేసముద్రం మార్కెట్ షెడ్డు నిర్మాణంలో లోపం



షెడ్డులో వరదనీటిలో కొట్టుకుపోతున్న మొక్కజొన్నలను ఏరుకుంటున్న రైతు (ఫైల్)

అత్యాధునిక విదేశీ పరిజ్ఞానంతో ఎలాంటి ఇనుప పట్టీల ఆధారం లేకుండా రేకునే పైకప్పుగా మార్చి మార్కెట్ షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. పైకప్పును చూసి అందరూ ఆహా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే అడుగుభాగం ఎత్తుగా లేకపోవడంతో మార్కెట్‌లోని వరదనీరు షెడ్డులోకి చేరుతోంది. దీంతో రైతులు విక్రయించేందుకు తీసుకువచ్చిన సరుకులు అడుగుభాగంలో తడుస్తూ తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

- కేసముద్రం



శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి మంగలహారతులతో వెళుతున్న మహిళలు

వరాల తల్లి నమోస్తుతే

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ప్రతీ ఏటా శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. మహాలక్ష్మిదేవిని వరలక్ష్మి, వైభవ లక్ష్మి, సంతోషిమాత, కన్యకాపరమేశ్వరీగా భక్తులు కొలుస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు.

జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో పట్టణంలోని మహిళలు మంగలహారతులను తీసుకవచ్చి అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు నరసింహామూర్తి, దుర్గాప్రసాద్ వేద మంత్రోచ్ఛరనల నడుమ వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. పసుపు, కుంకుమలు చల్లి నారికేళాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొంత మంది మహిళలు అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమతో పాటు సుమారు 300 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రవికుమార్, చౌడవరపు విద్యాసాగర్, చంద్రప్రకాష్, మంజూవాణి, గీతారాణి పాల్గొన్నారు. మహాగాయత్రీ దేవాలయంలో ఆలయ అర్చకులు జలెంద్రాచారి, వెంకటేశ్వర్లు మంత్రోచ్ఛరనల నడుమ ఈ కార్యక్రమంలో మహిళలు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించుకుని సుమారు 600 మంది మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ కొణతం పాల్గొని పూజలు చేశారు. నర్సింహులపేటలోని శివాలయం, తిరుపతమ్మగుడిలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారు. గార్లమండల కేంద్రంలో శ్రీలక్ష్మినారాయణ స్వామి, శ్రీరామాలయంలో మహిళలు వరలక్ష్మివ్రత పూజలు చేశారు. కేసముద్రం మండలం అమ్మినాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహిళలు వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. గూడూరు మండలం కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో మహిళలు, రిటైర్డు ఉద్యోగులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో మహిళలు పూజలు చేసి వరలక్ష్మి వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. బయ్యారంలోని రామాలయం, శివాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.







1,2) మహాగాయత్రి దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

3) శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో వాయినం ఇస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ ఉమ

వీరభద్రస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

■ భారీగా హాజరైన మహిళలు ■ ఆకట్టుకున్న కథాశ్రవణం

కురవి : మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కురవిలోని ప్రసిద్ధ శ్రీవీరభద్రస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారంలో ఈ వ్రతాన్ని చేస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని నానుడి ఉండటంతో మహిళలు అధిక సంఖ్యలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి తరలివచ్చి వ్రతంలో పాల్గొన్నారు. గణపతిపూజ, లక్ష్మీపూజ అనంతరం అమ్మవారి కథాశ్రవణం ఆకట్టుకుంది. ఈ వ్రతంలో జడ్పీటీసీ కొంతం కవిత, వార్డు సభ్యులు అవిరె శోభ, బాదావత్ లక్ష్మి, ఈవో రాజేంద్రం, అర్చకులు రెడ్యాల శ్రీను, పారుపల్లి రామన్న, అనిల్, విజయ్, బుక్క వీరన్న, పుణ్యమూర్తి, కాశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కురవి వీరభద్రస్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మివ్రతంలో పాల్గొన్న మహిళలు

పైన అద్భుతం..కింద అధమం..

● రూ.కోటి పెట్టినా ప్రయోజనం సున్నా ● కేసముద్రం మార్కెట్ షెడ్డు నిర్మాణంలో లోపం

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రూ.కోటితో అత్యాధునిక రీతిలో నిర్మించిన షెడ్డులో రైతులు సరుకులు రక్షణ లేకుండా పోయింది. 2015, ఆగస్టులో రూ.కోటితో మార్కెట్‌ను అధునీకరించారు. ఈ షెడ్డుకు అడుగుభాగంనుంచి పిల్లర్ల వరకు రూ.55లక్షలతో ఒక కాంట్రాక్టరు, రూ.45లక్షలతో కేవలం కప్పుకోసం మరో టెండరుతో కాంట్రాక్టు కుదిరింది. అత్యాధునిక విదేశీ పరిజ్ఞానంతో ఎలాంటి ఇనుప పట్టీల ఆధారం లేకుండా రేకునే పైకప్పు నిర్మాణంగా పూర్తి చేశారు. దీనిని చూసి అందరు అహా...అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే అడుగుభాగం ఎత్తుగా లేకపోవడంతో మార్కెట్‌లోని వరదనీరంతా ఈ షెడ్డులోనుంచే వెలుతోంది. దీంతో మార్కెట్‌లో విక్రయించేందుకు రైతులు తెచ్చిన సరుకులు తడుస్తున్నాయి. చెల్కా వద్ద స్థలం లేని రైతులు మొక్కజొన్న, పసుపు, ధాన్యం పంటలను ఇక్కడ ఆరబోసుకుంటే అవి వర్షార్పనం అవుతున్నాయి. పైకి చూస్తే అత్యాధునిక షెడ్డు కింద మాత్రం వరదనీరు ప్రమాదం పొంచి ఉండడంతో రైతులు ఈ షెడ్డులో సరుకులు పోసుకునేందుకు జంకుతున్నారు. ప్రస్తుతం పత్తి విక్రయాలకు ఈ షెడ్డును కేటాయించగా మూడు రోజుల క్రితం కురిసిన వర్షంతో పత్తి బస్తాలు అడుగుభాగంలో తడిచి రైతులు నష్టపోయారు. షెడ్డు నిర్మాణం సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నీటి ప్రవాహాన్ని గమనించకుండానే డిజైన్ చేశారని రైతులు విమర్శిస్తున్నారు. డిజైన్ లోపంతో కోటి రూపాయలు వెచ్చించినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు బాహాటంగా ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా షెడ్డులోకి వరదనీరు రాకుండా అడుగుభాగం ఒక ఫీటు ఎత్తు పెంచితే ఈ నిర్మాణం ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని రైతులు కోరుతున్నారు.



కొరియా సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన షెడ్డులో వరద నీటిలో తడుస్తున్న పత్తి బస్తాలు

రాష్ట్రంలో నియంతృత్వ పాలన

- ❖ హామీలను విస్మరిస్తున్న సీఎం కేసీఆర్
- ❖ అమలు మాటెత్తితే బెదిరింపులు
- ❖ కేటీఆర్ కోసమే నేరెళ్ల దళితులపై దాడులు
- ❖ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి, కేంద్ర మాజీ మంత్రి బలరాం

కొత్తగూడ : ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల అమలుపై ప్రశ్నించిన అమాయక ప్రజలను, ప్రజాప్రతినిధులను, జర్నలిస్టులను పోలీసుల సహాయంతో బెదిరింపులకు పాల్పడుతూ కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇళ్లు, భూములు పంపిణీ చేశామన్నారు. నియోజక వర్గానికి 500 ఇళ్ళు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వాటిని కూడ గ్రామసభలు నిర్వహించి అర్హులకు ఇచ్చామన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్ళు గడిచినా టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించ లేదని, నేటికి సర్వేలతో కాలక్షేపం చేస్తున్నారన్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి పథకంలో ఒక్క ఎకరాను పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో గిరిజనుల పోడు భూములకు హక్కుపత్రాలిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం అటవీశాఖ అధికారులను ఉసిగొల్పి వాటిని స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. తుపాకి రాముడు, గారడి మాటలతో ప్రజలను మోసం చేస్తూ చేతల ప్రభుత్వం కాకుండా మాటల ప్రభుత్వంగా పేరు గాంచిందని విమర్శించారు.

కేటీఆర్ కోసమే నేరెళ్ళ దళితులపై దాడులు...

రాష్ట్ర మంత్రి, సీఎం కేసీఆర్ తనయుడు కేటీఆర్ చేస్తున్న ఇసుక దందాను కాపాడుకునేందుకే ఇసుక మాఫియాను వ్యతిరేకించిన నేరెళ్ళ దళితులపై సీఎం పోలీసులతో దాడులు చేయించి అక్రమ కేసులు మోపారని కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ ఆరోపించారు. విషయం రాద్ధాంతం అవుతుండటంతో హడవుడిగా కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టారని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కరెంట్ కష్టాలు తీర్చిందని గొప్పగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నలుగురు వ్యక్తుల పాలన సాగుతుందని మిగతా మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, నర్సంపేట జడ్పీటీసీ మేగ్యానాయక్, రంజిత్‌రెడ్డి, ఖానాపూర్, గూడూర్ ఎంపీపీలు రవీందర్‌రావు, చెల్పూరి వెంకన్న, రఫిక్, వెంకన్న, వజ్జ రమేష్, కోబాల్, వెంకటేశ్వర్లు, సుదర్శన్, మోతీలాల్, యాకయ్య, రావోజీ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి...

బంజారా సంస్కృతి, సాంప్రదాయాలు నేటి యువత కాపాడుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మోహన్ లాల్ పిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో వారు పాల్గొన్నారు. తీజ్ బుట్టల వేధిక వద్ద పూజలు నిర్వహించారు. యువతులు బుట్టలు నెత్తిపై పెట్టుకుని సాంప్రదాయా నృత్యాలు చేస్తూ ఉరేగింపుగా తరలివెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు అజ్మీరా రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మాలోత్ సంతోష్, మురళి, భూక్య సంతోష్‌నాయక్, కోబాల్, నరేష్, హరిలాల్, వైస్ ఎంపీపీ పూల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతి

వైద్యుల నిర్లక్ష్యమే అంటున్న బంధువులు

కలెక్టర్‌కు బాధితుడి ఫిర్యాదు

పలు సంఘాల మద్దతు..

తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో వైద్యురాలు నిర్లక్ష్యం కారణంగానే ఆపరేషన్ నిర్వహించే సమయంలో తమకు పుట్టబోయే బిడ్డ మృతి చెందినట్లు తండ్రి అల్లి ఎలేందర్ ఆరోపించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనాకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. బాధితుడి కథనం ప్రకారం మహబూబాబాద్ మండలం నడివాడ గ్రామానికి చెందిన అల్లి ఎలేందర్ భార్య కవితకు ప్రసవనొప్పులు రావడంతో కవిత తల్లిగారి ఊరు ముంగిమడుగు బంజర నుంచి ఈ నెల 2న సాయంత్రం జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చామన్నారు. కాగా కవితకు నొప్పులు



జిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన శిశువు

వస్తున్న వైద్యులు రెండ్రోజులుగా పరీక్షిస్తూ నిర్లక్ష్యం వహించారని వాపోయాడు. నార్మల్ డెలవరి కాకపోవడంతో శుక్రవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ చేసేందుకు కవితను థియేటర్‌కు తీసుకువెళ్లారు. 11.30 ప్రాంతంలో ప్రసవించిన బాబును అత్యవసర చికిత్స కోసం ఎస్ఎన్‌సీయూలో ఉంచి చికిత్సనందిస్తున్నారు. ఈ క్రమంలోనే బాబు మృతి చెందాడని ఎలేందర్ రోదిస్తూ వెల్లడించారు. కాగా ఈ ఘటనకు టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు దర్శనం రామకృష్ణ, ఎస్సీసెల్ టౌన్ సెక్రటరీ జువ్వాజి చిరంజీవి, తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తమ మద్దతు తెలిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైద్యుల నిర్లక్ష్యమేమీ లేదు...

డాక్టర్ భీమ్‌సాగర్,
ఆస్పత్రి సూపరింటెండెంట్,
మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన ఆపరేషన్‌లో మృతిచెందిన శిశువుపట్ల వైద్యుల నిర్లక్ష్యమేమి లేదు. శిశువు గర్భాశయంలో ఉండగానే ఏదో జరిగి మృతి చెందవచ్చు.

క్షణికావేశంతోనే తల్లీకూతుళ్ల ఆత్మహత్య

- కూతురి పెళ్లి... వెంటాడిన ఆర్థిక ఇబ్బందులు
- భర్తను బెదిరించేందుకు పురుగుల మందు తాగిన ఎల్లమ్మ
- నా వల్లే గొడవంటూ పురుగుల మందు తాగిన స్వాతి
- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి : క్షణికావేశం... తల్లీకూతుళ్ల ప్రాణాలను బలితీసుకుంది. కూతురుపెళ్లికి తోడు మద్యం మహమ్మారి కురవి మండలం కాంపెల్లి గ్రామంలో తల్లీబిడ్డలు నక్క ఎల్లమ్మ, స్వాతిల ఆత్మహత్యకు కారణమైంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం...నక్క కిష్టయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఇద్దరు కుమార్తెలకు పెళ్లికాగా మూడో కుమార్తె స్వాతి ఖమ్మంలో డిగ్రీ చదువుతోంది. స్వాతికి వివాహం జరపాలని సంబంధాలు చూస్తున్నారు.

కౌలు వ్యవసాయంతో అప్పులు...

కిష్టయ్య కొన్నేళ్లుగా భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత సంవత్సరం పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కిష్టయ్య కుటుంబం అప్పుల్లో కూరుకుపోయింది. ఈ సంవత్సరం సైతం భూమిని కౌలుకు తీసుకుని పెట్టుబడి కోసం అప్పులు చేశాడు. ఈ క్రమంలో కిష్టయ్య కొన్నిరోజులుగా మద్యం సేవిస్తున్నాడు. గురువారం రాత్రి సైతం కిష్టయ్య తాగి రావడంతో భరించలేని ఎల్లమ్మ భర్తతో గొడవపడింది. అదే సమయంలో స్వాతి సైతం కాలేజీ నుంచి ఇళ్లు చేరింది.

క్షణికావేశంలో పురుగుల మందు తాగి...

ఇట్లా తాగుతున్నావు, కూతురు పెళ్లి ఎలా చేస్తావు? అంటూ ఎల్లమ్మ భర్త కిష్టయ్యతో వాదనకు దిగింది. భర్తను ఇకపై తాగకుండా బెదిరించేందుకు ఎల్లమ్మ ఇంట్లో ఉన్న పురుగుల మందు నోట్లో పోసుకుంది. దీంతో ఆవేశానికి లోనైన స్వాతి నావల్ల మీరు గొడవలు పడి చావడం ఎందుకు? నేనే చస్తానని పురుగుల మందు తాగింది. దీంతో స్వాతిని గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని, మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించాలని ఆర్ఎంపీ సూచించాడు. ఈ క్రమంలో డబ్బులు పట్టుకొని వస్తానని, ఇంట్లోకి వెళ్లిన ఎల్లమ్మ క్షణికావేశంలో ఇంట్లో మిగిలిన పురుగుల మందు తాగింది. దీంతో ఇద్దరిని ఆటోలో మహబూబాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో స్వాతి మృతిచెందింది. చికిత్స ప్రారంభించగానే ఎల్లమ్మ సైతం చనిపోయింది. ఈ విషయమై పోలీసులు సీరోలు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య తల్లీకూతుళ్ల అంత్యక్రియలు నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ...

తల్లీకూతుళ్ల మృతి విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కాంపెల్లి చేరుకుని ఎల్లమ్మ, స్వాతి మృతదేహాలకు నివాళులర్పించారు. భర్త కిష్టయ్యను ఓదార్చారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, పెద్ది వెంకన్న, అనిల్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ...

ఎల్లమ్మ, స్వాతి మృతదేహాలకు కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోత్ రాంచంద్రునాయక్‌లు పరామర్శించారు.

31 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



పీడీఎస్ బియ్యం, డీసీఎం, నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు

కేసముద్రం : మండలంలోని ఇంటికన్నె గ్రామంలో చెలగొల ఐలయ్యకు చెందిన రేషన్ షాపులో రికార్డుల్లో లేని 31 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్లు శుక్రవారం సివిల్ సప్లై డీటీ నారాయణరెడ్డి తెలిపారు. గతనెల 18న బియ్యం, కిరోసిన్ స్టాక్ లేదని తమకు నివేదిక ఇచ్చి మరుసటి నెలకు డీడీలు తీశాడని చెప్పారు. అయితే రేషన్‌షాపులో నిల్వలు ఉన్నట్లు గ్రామస్థుల ఫిర్యాదుతో తనిఖీలు చేయగా 62 బస్తాల్లో 31 క్వింటాళ్ల బియ్యం, 150 లీటర్ల కిరోసిన్ నిల్వ ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. బియ్యాన్ని స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌కు, కిరోసిన్‌ను వెంకటగిరిలోని డీలరు వద్దకు తరలించి, ఐలయ్యపై 6ఏ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

డీసీఎం సీజ్, ముగ్గురిపై కేసు...

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామశివారు సికింద్రాబాద్ తండా వద్ద 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, డీసీఎం సీజ్‌తో పాటు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ ముత్తులింగయ్య తెలిపారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పోలీసులు సికింద్రాబాద్ తండా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో వెళ్తున్న వ్యానును పట్టుకున్నామన్నారు. పొనుగోడు గ్రామానికి చెందిన డ్రైవర్ నాయిని అశోక్‌ను విచారించగా సికింద్రాబాద్ తండాకు చెందిన పడిశాల రజినీకాంత్, రెడ్యాల డీలర్ బానోత్ మంగీలాల్‌లు కొంత కాలంగా బియ్యం అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి గూడూరు మండల కేంద్రానికి చెందిన మేడి మల్లేష్‌కు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని తెలిపారు. వాహనం, బియ్యంతో పాటు డ్రైవర్ అశోక్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో రూరల్ ఎస్సై జితేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి తగాదాలతో వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు

కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తిలో ఆస్తి తగాదాలతో మనస్తాపం చెందిన పప్పుల కుమారస్వామి గ్రామంలోని వాటర్‌ట్యాంకును శుక్రవారం ఎక్కాడు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో కలకలం రేపింది. కుమారస్వామి, ఆయన బంధువు ఒకరు వారసత్వంగా ఏడాదికి ఒకరు చొప్పున వీఆర్‌ఏగా పనిచేస్తున్నారు. ఇదే విషయంలో వివాదం ఏర్పడడంతో కొద్దిరోజులుగా ఈ పంచాయితీ నడుస్తోంది. ఈ క్రమంలో కుమారస్వామి వాటర్ ట్యాంకు ఎక్కాడు. గమనించిన పెద్ద మనుషులు ట్యాంకు వద్దకు చేరుకొని ఆయనకు సర్ది చెప్పి కిందకు దింపారు.

సర్వే నెంబర్లపై క్షేత్రస్థాయి పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని రామానుజపురం, పెద్దముప్పారం, ఆగపేట శివారు తూర్పుతండా, మేగ్యతండా, దుబ్బతండా, దాట్ల, బీరిశెట్టిగూడెం, బొడ్లాడ, నిధానపురం, కుమ్మరికుంట్ల, గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ అధికారులు రైతుల సర్వేనెంబర్ల ప్రకారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవాప్రసాద్‌రావు, గిర్దావర్ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, వీఆర్వోలు నారాయణ, రమేష్, లావణ్య, రాంచంద్రయ్య, అశోక్, నారాయణ పాల్గొన్నారు.

ఎంఈవో లేక కొరవడిన పర్యవేక్షణ

గూడూరు: ఎంఈవో చీర భిక్షపతి దీర్ఘకాల సెలవుపై వెళ్లడంతో పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. శ్రీను, కాక నర్సయ్య అన్నారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్రీఆర్స్ 60 రోజుల కార్యక్రమం, మధ్యాహ్న భోజనం బిల్లులు, సరెండర్, మెడికల్ ఇతర ఏరియల్స్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో హర్ష, సుమలత, రామ్‌లాల్, రమాదేవి, నహేద, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతాలు


సాయిబాబా ఆలయంలో గౌరిపూజలో పాల్గొన్న మహిళలు

మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు
వేదమంత్రాలతో పూజల నిర్వహణ

గూడూరు: సాయిబాబా దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు, అయోధ్యాపురం, మచ్చర్ల, పొనుగోడు, గాజుల గట్టు, పరిసర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా పూజారులు వేణుగోపాల్ స్వామి, నరేష్ శాస్త్రిల వేద మంత్రాల నడుమ గౌరి పూజను నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయిబాబా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గౌరీపూజ అనంతరం అష్టలక్ష్మీ, కుంకుమ పూజలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గంప భారతి, అరుణ, కొమ్మాల చంద్రారెడ్డి, కోతి వెంకటనారాయణ, సాయిలు, జనార్ధన్‌స్వామి, యుగంధర్, అంబటి సంపత్, పింగిళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : శ్రావణ శుక్రవారం సందర్భంగా కేసముద్రం మండలంలోని అమినాపురం శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సీతారామస్వామి దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పలువురు మహిళలు తమ ఇళ్లలో లక్ష్మిదేవి పటాలను ఏర్పాటు చేసుకుని, పూలతో అలంకరించి, వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకున్నారు.

మొదలైన రాఖీ సంబురం

గూడూరు: రాఖీపౌర్ణమి పండుగ దగ్గర పడడంతో గూడూరులోని ప్రదాన సెంటర్లలో రాఖీ దుకాణాలు వెలిశాయి. రహదారిపై రోడ్డుకిరువైపుల టెంట్లు వేసి రాఖీల విక్రయాలను కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రాఖీల ధరలు పెరిగిపోవడంతో కొంత ఇబ్బంది అయినా దూర ప్రాంతాలకు వెళ్లేవారు, పోస్టుల్లో పంపేవారు తప్పనిసరి పరిస్థితుల్లో ముందుగానే రాఖీలు కొనడం కనిపించింది.


గూడూరులో విక్రయిస్తున్న రాఖీలు

పహాణీల సవరణను పరిశీలించిన డీఆర్‌వో


మొక్క నాటుతున్న డీఆర్‌వో రాంబాబు

కేసముద్రం : తహసీల్ కార్యాలయంలో కొద్దిరోజులుగా జరుగుతున్న పహాణీల సవరణను డీఆర్‌వో పి.రాంబాబు శుక్రవారం పరిశీలించారు. అనంతరం కార్యాలయం ఎదుట హరితహారంలోభాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, ఆర్‌ఐ వి.కిషన్‌రావు, వీఆర్‌వో కొమ్మాలు, సిబ్బంది ఉన్నారు.

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిపై ఫిర్యాదు


ఎస్సై శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కేసముద్రం : మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌పై బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ చేసిన అనుచిత వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని అతడిపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కేసముద్రం ఎస్సై శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు బానోత్ వెంకన్న, భద్రు, యాకూబ్, భూక్య శ్రీనివాస్, బానోత్ అరుణ్, శంకర్, వెంకటేష్, సురేష్ కోరారు.

బ్రాహ్మణ కొత్తపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వందమందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, వెంకటేశ్వర్లు బాల వికాస సిబ్బంది రమ, రమేష్, మురళి, లక్ష్మీనర్సింహచారి, సోమనాథచారి. పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

నెల్లికుదురు: వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు యాకయ్య మాదిగ తెలిపారు. నెల్లికుదురు మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుక రావాలన్నారు. కార్యక్రమంలో తూళ్ల వెంకటేశ్వర్లు, జంపయ్య, శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డికి మాతృ వియోగం

నెల్లికుదురు :మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గాయపు జైపాల్‌రెడ్డి తల్లి గాయపు నర్సమ్మ(65) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి అంతమయాత్రలో పాల్గొన్నారు. మృతురాలి కుటుంబాన్ని బీజేపీ ఆదుకుంటుందన్నారు.

'తులారం కుడికాల్వ పనులు ప్రారంభించాలి'

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తులారం ప్రాజెక్టు కుడి కాల్వ పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రామ్మూర్తి మాట్లాడుతూ.. వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలను చులకనగా చూడడం, హేళనగా మాట్లాడడం కేసీఆర్ నిరంకుశ విధానానికి నిదర్శనమన్నారు. మండలంలోని మల్యాల కేవీకేలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడెకరాల భూమి, పోడు భూములకు హక్కుపత్రాలు, ఇందిరమ్మ పెండింగ్ బల్లులను తక్షణమే మంజూరు చేయాలని అన్నారు.

తులారం ప్రాజెక్టు కుడికాల్వ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో పులి వెంకటేశ్వర్లు, సుభద్ర, ఉప్పలయ్య, వీరన్న, ప్రతాప్, రాజు, వెంకన్న, మహేష్, జంపయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండోలో జిల్లా క్రీడాకారులు

కేసముద్రం : ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో సెయింట్ ఆంద్రుస్ హైస్కూల్‌ల్లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి తైక్వాండో క్యాడెట్ స్థాయి పోటీల్లో 20 మంది తెలంగాణ నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 4 నుంచి 6 వరకు జరిగే ఈ పోటీల్లో తొలిరోజు శుక్రవారం ప్రారంభోత్సవంలో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి 10 మంది చొప్పున 11 నుంచి 14 ఏళ్లలోపు బాల, బాలికలు పాల్గొంటుండగా వీరిలో మహబూబాబాద్ జిల్లా నుంచి స్టేషన్ కేసముద్రానికి చెందిన బండారు స్ఫూర్తి, అర్పనపల్లికి చెందిన రావుల తేజశ్రీ, కేసముద్రానికి చెందిన టి.మణికంఠ ఉన్నారు. వీరికి కోచ్‌గా కల్లెపల్లి రమేష్ వ్యవహరిస్తున్నారు.



తెలంగాణ టీంలో జిల్లా క్రీడాకారులు

'విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'


ఛలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్ : విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని మానుకోట జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల రఘు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని కంబాలపల్లిలో ఈ నెల 6న నిర్వహించే ఛలో హైదరాబాద్ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. విశ్వబ్రాహ్మణ సహకార సంఘానికి రూ.30 లక్షల సబ్సిడీ, ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పావలవడ్డీకి రుణాలు మంజూరు చేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణులను బీసీ(బి) నుంచి బీసీ(ఎ)లోకి మార్చాలని డిమాండ్ చేశారు. హైద్రాబాద్‌లో జరిగే బహిరంగ సభలో విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, సజ్జనపు వెంకటేశ్వర్లు, రావూరి వెంకటాచారి, చిరంజీవి చారి, రేపల్లె అడ్డూరి సుధాకర్, బ్రహ్మచారి, ప్రతాప్, వెంకటాచారి పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు: హైదరాబాద్‌లో ఈ నెల 6న జరిగే విశ్వబ్రాహ్మణ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పత్తిపాక తిరుపతా చారి పోలోజు వ్యాకర్ణాచారి పిలుపునిచ్చారు.

'ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (టీడీటీఎఫ్) మండల కమిటీ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులను అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని పొరుగు రాష్ట్రాలు రద్దు చేసినట్లుగానే ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుభార్గవి, రాందాస్, విద్యాసాగర్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో..

టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దారావత్ వీరన్న మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులందరికి వర్తింప చేయాలని అన్నారు. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత లేకుండ పోతుందని, అందుకోసం ప్రభుత్వం చొరవ తీసుకుని నూతన పెన్షన విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతి ద్వారా చివరిదశలోనైనా ఆనందంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రాందాస్, రాజు, అనిల్‌కుమార్, యోగి, శ్రీధర్, సతీష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మహబూబాబాద్
4
మహబూబాబాద్ । శనివారం 5 ఆగస్టు 2017
మహబూబాబాద్ । గూడూరు । కేసముద్రం । నెల్లికుదురు

ఎంఈవో సెలవుపై వెళ్లడంతో కొరవడిన పర్యవేక్షణ

గూడూరు: ఎంఈవో చీర భిక్షపతి దీర్ఘకాల సెలవుపై వెళ్లడంతో పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. శ్రీను, కాక నర్సయ్య అన్నారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ట్రిఆర్స్ 60 రోజుల కార్యక్రమం, మధ్యాహ్న భోజనం బిల్లులు, సరెండర్, మెడికల్ ఇతర ఏరియర్స్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో హర్ష, సుమలత, రామ్‌లాల్, రమాదేవి, నహేద, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వేడుకలు



సాయిబాబా ఆలయంలో గౌరిపూజలో పాల్గొన్న మహిళలు

- మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు
- వేదమంత్రాలతో పూజల నిర్వహణ

గూడూరు: సాయిబాబా దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు, అయోధ్యాపురం, మచ్చర్ల, పొనుగోడు, గాజుల గట్టు, పరిసర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా పూజారులు వేణుగోపాల్ స్వామి, నరేష్ శాస్త్రిల వేద మంత్రాల నడుమ గౌరి పూజను నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయిబాబా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గౌరీపూజ అనంతరం అష్టలక్ష్మీ, కుంకుమ పూజలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గంప భారతి, అరుణ, కొమ్మాల చంద్రారెడ్డి, కోతి వెంకటనారాయణ, సాయిలు, జనార్ధన్‌స్వామి, యుగంధర్, అంబటి సంపత్, పింగిళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : శ్రావణ శుక్రవారం సందర్భంగా కేసముద్రం మండలంలోని అమీనాపురం శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సీతారామస్వామి దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పలువురు మహిళలు తమ ఇళ్లలో లక్ష్మిదేవి పటాలను ఏర్పాటు చేసుకుని, పూలతో అలంకరించి, వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకున్నారు.

మొదలైన రాఖీ సంబరం



గూడూరులో విక్రయిస్తున్న రాఖీలు

గూడూరు: రాఖీపౌర్ణమి పండుగ దగ్గర పడడంతో గూడూరులోని ప్రధాన సెంటర్లలో రాఖీ దుకాణాలు వెలిశాయి. రహదారిపై రోడ్డుకిరువైపుల టెంట్లు వేసి రాఖీల విక్రయాలను కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రాఖీల ధరలు పెరిగిపోవడంతో కొంత ఇబ్బంది అయినా దూర ప్రాంతాలకు వెళ్లేవారు, పోస్టుల్లో పంపేవారు తప్పనిసరి పరిస్థితుల్లో ముందుగానే రాఖీలు కొనడం కనిపించింది.

పహాణీల సవరణను పరిశీలించిన డీఆర్‌వో



మొక్క నాటుతున్న డీఆర్‌వో రాంబాబు

కేసముద్రం : తహసీల్ కార్యాలయంలో కొద్దిరోజులుగా జరుగుతున్న పహాణీల సవరణను డీఆర్‌వో పి.రాంబాబు శుక్రవారం పరిశీలించారు. అనంతరం కార్యాలయం ఎదుట హరితహారంలోభాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, ఆర్‌ఐ వి.కిషన్‌రావు, వీఆర్‌వో కొమ్మాలు, సిబ్బంది ఉన్నారు.

'జర్నలిస్టులపై దాడులు అమానుషం'

తొర్రూరు: రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోవడం అమానుషమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే(143) నాయకులుఅన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు అధికారులు జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడం తగదన్నారు. జనగామాలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై కురవిలో మన తెలంగాణ రిపోర్టర్‌పై రాజకీయ నాయకుల దాడి, హైదరాబాద్‌లో కవరేజీ కోసం వెళ్లిన 10టీవీ, టీవీ5 రిపోర్టర్లపై ఏసీపీ వెంకటేశ్వర్లు దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం సమగ్రచట్టం రూపొందించి అమలు చేయాలన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు తీగల కృష్ణారెడ్డి, చీకటి శ్రీనివాస్, నాగపూరి అశోక్, జలగం శేఖర్, సుధాకర్, రాజు, రవి, రమేష్, నారాయణరాజు, సాంబశివ, జి. శ్రీను పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో రాణిస్తున్న భరత్‌ను అభినందించిన ఎమ్మెల్యే

తొర్రూరు(పెద్దవంగర): మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన రెడ్డిబోయిన భరత్‌ను ఎమ్మెల్యే ఎర్రబెల్లి శుక్రవారం అభినందించారు. పట్టణ కేంద్రంలోని సెయింట్‌పాల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న భరత్ ఇటీవల ముంబాయిలో నిర్వహించిన అండర్ 16 బాలుర విభాగంలో బ్లాక్ బెల్టు నేషనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 23న మలేషియా దేశంలో ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో పాల్గొనాల్సి ఉంది. పేద కుటుంబానికి చెందిన భరత్ ఇతర దేశాలకు వెళ్లె స్తోమత లేకపోవడంతో సర్పంచ్ విశ్వనాథుల జ్ఞానేశ్వరచారి సహకారంతో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావును శుక్రవారం కలిశారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి విదేశాలకు వెళ్లి పోటీలో పాల్గొనే విధంగా సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, రామచంద్రయ్యశర్మ, రమేష్,కర్ణాకర్ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌వీ సభను విజయవంతం చేయాలి

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఆర్‌ఎన్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించే టీఆర్‌ఎస్‌వీ సభను విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పి.సీతారాములు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గస్థాయి టీఆర్‌ఎస్‌వీ సమావేశం పట్టణ కేంద్రంలోని ఆర్‌ఎన్ గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాస్ యాదవ్ హాజరవుతున్నందున భారీ సంఖ్యలో విద్యార్థులు తరలిరావాలని కోరారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెం, కుమ్మరికుంట్ల గ్రామాలలో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. బీరిశెట్టిగూడెంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కుమ్మరికుంట్లలో పీహెచ్‌సీ వైద్యులు 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఆయా కార్యక్రమాలలో బాలవికాస బాధ్యులు శోభ, రాములు, సంతోష్, నాగేశ్వర్‌రావు, వైద్యులు అక్షయ్‌కుమార్, సీహెచ్‌వో బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్‌బేబీ షో

తొర్రూరు: పట్టణ కేంద్రంలో తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వెల్‌బేబీ షో నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రామనర్సయ్య మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలను గుర్తించి ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్రమంలో లక్ష్మీనర్సింహారావు, యాదగిరిరెడ్డి, మోహన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, యాకూబ్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండోలో తెలంగాణ క్రీడాకారులు



తెలంగాణ టీంతో జిల్లా క్రీడాకారులు

కేసముద్రం : ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో సెయింట్ ఆండ్రుస్ హైస్కూల్‌లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి తైక్వాండో క్యాడెట్ స్థాయి పోటీల్లో 20 మంది తెలంగాణ నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 4 నుంచి 6 వరకు జరిగే ఈ పోటీల్లో తొలిరోజు శుక్రవారం ప్రారంభోత్సవంలో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి 10 మంది చొప్పున 11 నుంచి 14 ఏళ్లలోపు బాల, బాలికలు పాల్గొంటుండగా వీరిలో మహబూబాబాద్ జిల్లా నుంచి స్టేషన్ కేసముద్రానికి చెందిన బండారు స్ఫూర్తి, అర్పనపల్లికి చెందిన రావుల తేజశ్రీ, కేసముద్రానికి చెందిన టి.మణికంఠ ఉన్నారు. వీరికి కోచ్‌గా కల్లెపల్లి రమేష్ వ్యవహరిస్తున్నారు.

నేటి సైన్స్ వేడుకలకు హాజరుకావాలి

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని నితిన్ భవన్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే జాతీయ బాలల సైన్స్‌కాంగ్రెస్ వేడుకలకు తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు హాజరుకావాలని ఎంఈవో మహంకాళి బుచ్చయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ

దంతాలపల్లి: మండలంలోని గున్నేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టునాయక్ తెలిపారు. అధ్యక్షుడిగా కడుదుల మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిల్లా వెంకన్న, ప్రధానకార్యదర్శిగామద్దిరాలకృష్ణ ఎన్నికయ్యారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

తొర్రూరు: మండలంలోని మడిపెల్లి గ్రామశివారు సోమారపు కుంటతండా సమీపంలోని లచ్చిరాంతండాలో మాలోతు హర్షకు చెందిన పూరిల్లు విద్యుదాఘాతంతో శుక్రవారం దగ్ధమైంది. ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

- కిరాణం, ఫర్టిలైజర్ దుకాణాల్లో తూనికలు కొలతల అధికారుల తనిఖీలు
- జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహార్



నర్సింహులపేటలోని జై కిసాన్ ఫర్టిలైజర్‌లో తనిఖీ చేస్తున్న దృశ్యం

నర్సింహులపేట: కిరాణం, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వస్తువులను విక్రయించాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి మనోహర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహేంద్రా కిరాణం, ఫర్టిలైజర్, మెడికల్, జైకిసాన్ ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేంద్రా కిరాణం దుకాణానికి సరఫరా చేసిన జయసాయి ట్రేడర్స్‌కు చెందిన లక్ష్మీగణపతి దీపారాధన ఆయిల్ బాటిల్ ఉండవలసిన బరువు కంటే తక్కువగా ఉందని, జై కిసాన్ ఫర్టిలైజర్‌లో షణ్ముఖ అగ్రిటెక్ కంపెనీకి చెందిన బ్యాగ్యా గుళికల 45 డబ్బాలపై తయారీ తేది లేకపోవడంతో ఆ కంపెనీలపై కేసు నమోదు చేశామన్నారు. ప్రతి వస్తువుపై తయారీతేదీ, బరువు, ఎమ్మార్పీ రేటు, కంపెనీ చిరునామా పూర్తి వివరాలు ఉన్న సరుకులనే మార్కెట్‌లో విక్రయించాలన్నారు. ఈనిబంధనలు పాటించకుండా వినియోగదారులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. దుకాణాల యజమానులు నిబంధనలు పాటించకుంటే 9849284458 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేద గర్భిణీలకు నేడు సీమంతాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు అనుమాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు వందమంది గర్భిణీలకు చీరెలు, పండ్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, గౌరవ అతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ భూక్య ఉమ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ బానోత్ వీరన్న, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తీజ్ పండుగకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి



తీజ్‌పండుగ సామాగ్రిని మహిళలకు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాజునాయక్

చివరిరోజు సెలవుదినంగా ప్రకటించాలి

సేవాలాల్ యువసేన జిల్లా కన్వీనర్ సుభాష్‌నాయక్

మహబూబాబాద్ టౌన్: గిరిజనుల సంప్రదాయ తీజ్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని సేవాలాల్ యువసేన జిల్లా కన్వీనర్ గుగులోతు సుభాష్‌నాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడతూ ఈ నెల 5 నుంచి 13 వరకు తీజ్ పండుగను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చివరి రోజు పెద్ద ఎత్తున నిర్వహించే తీజ్ పండుగ రోజున సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. 6 మండలాల్లో యువసేనా ఆధ్వర్యంలో తీజ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వెంకన్ననాయక్, మోతీలాల్, రాజేష్, మహేందర్, సమ్ము, లక్ష్మన్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

తీజ్‌పండుగ సామాగ్రి పంపిణీ

మహబూబాబాద్‌రూరల్ : మండలంలోని శనిగపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రాజు నాయక్ తన స్వంత ఖర్చులతో 16 తండాలకు తీజ్‌పండుగ సామాగ్రిని పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ.. తీజ్ పండుగను పురస్కరించుకుని 4న ఘూవ్‌గాళేరో, 5 తీజ్‌బొరాయేరో, 6న ఢమాళి, 11న గన్‌గోర్, 12న బొరెడి, 13న తీజ్ వెరాయేరో పండుగలను గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు దారావత్ వెంకన్ననాయక్, మాజీ సర్పంచ్ ఎల్ధండి వెంకట్‌రెడ్డి, మోహన్‌నాయక్, కుమారస్వామి, ఉప్పలయ్య, నరేష్, హరి, రమేష్, లక్ష్మణ్, దేవ్‌సింగ్, శారద, రాము, చేతురాం, శ్రీను, తండావాసులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : తీజ్ నవరాత్రి వేడుకల్లో భాగంగా గూడూరులో శుక్రవారం నాలుగో రోజు గిరిజనులు, లంబాడీలు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన తీజ్ వేదిక వద్ద కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి లంబాడ సంప్రదాయాల నడుమ వాయిద్యాలతో ఊరేగింపుగా సీఐ బి. రమేష్‌నాయక్ గృహానికి చేరుకున్నారు. సీఐ ఇంటినుంచి విద్యార్థినులు బిందెల్లో నీటిని తీసుకురాగా గూడూరు సీఐ రమేష్‌నాయక్, కొత్తగూడ ఎస్సై సతీష్‌లు బిందెలను ఎత్తి విద్యార్థినుల తలపైకి అందించారు. అనంతరం నీటిని తీసుకువచ్చి తీజ్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన గింజలు పోసిన బుట్టల్లో పోశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు భరత్ నాయక్, ఆంగోత్ ధర్మనాయక్, బానోత్ రామన్ననాయక్, భూక్య సురేష్‌నాయక్, దారావత్ శ్రీనివాస్, సాధులు కన్య గురుస్వామి వాల్యనందస్వామి, పూల్యస్వామి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

డీఎస్పీ రాజమహేంద్రనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాజమహేంద్రనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : క్రీడలు స్నేహభావాన్ని, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్రనాయక్ అన్నారు. తొలుత జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ ట్వింకిల్‌స్టార్ హైస్కూల్లో నిర్వహిస్తున్న తెలంగాణ సిద్ధాంత కర్త, దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలురకు కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్రను ఏనాటికి మరువలేమన్నారు. ఆయన సిద్ధాంతాలు, మార్గదర్శకాలు ఉద్యమానికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. వారం రోజుల పాటు ఈ వారోత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనే విద్యార్థుల యొక్క గౌరవ వందనం డీఎస్పీ స్వీకరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వీఎస్.పాణి, ప్రిన్సిపాల్ సునితదేవి, అకాడమిక్ హెడ్ సాహితీ శ్రీనివాస్, ఏవో దాసరి ప్రసాద్, ప్రొగ్రాం కన్వీనర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మధును విచారణ పేరుతో వేధిస్తున్నారు

ఎన్డీ జిల్లా అధికార ప్రతినిధి చిన్న చంద్రన్న

మహబూబాబాద్ రూరల్ : సీపీఐ(ఎంఎల్) రీజినల్‌కమిటీ మెంబర్ ఆవునూరి నారాయణ స్వామి అలియాస్ మధును పోలీసులు ఖమ్మం సబ్‌జైల్ నుంచి తీసుకువచ్చి విచారణ పేరుతో మానసికంగా వేధిస్తున్నారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి చిన్న చంద్రన్న ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మధు వైద్యం కోసం వెళ్లి వస్తుండగా జూలై 25న పోలీసులు అరెస్టు చేశారన్నారు. మధుపై తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మధును వెంటనే సబ్‌జైలుకు తీసుకువెళ్లాలని కోరారు. ఇలాంటి ఘటనలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్కె. బాబన్న, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

'9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి'

మహబూబాబాద్ రూరల్ : ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి రాంచంద్రయ్య, పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య కోరారు. స్థానిక భట్టు అంజయ్య భవనంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం జయప్రదం కోసం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ నెల 9న మహబూబాబాద్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, ఎస్‌కె.తాజ్‌పాషా, సామ పాపన్న, హరీష్, జంపాల వెంకన్న, సూరబోయిన నర్సన్న, నిజామోద్దీన్ పాల్గొన్నారు.

మెడికల్ బిల్లులను మంజూరు చేయాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయుల మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస శ్రీనివాసులు అన్నారు. ఆస్పత్రి సిబ్బందికి వినతిపత్రాన్ని అందించారు. ఉపాధ్యాయుల మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులు 600లకు పైగా పంపగా 400 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అగస్టు 20 వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయనట్లయితే 25న ఆస్పత్రి ఎదుట ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు భావ్‌సింగ్, రమేష్, శ్రీశైలం, గోవర్ధన్, వెంకట్రామనర్సయ్య, విద్యాసాగర్, ఉపేందర్, రాజేందర్, కార్తీక్ పాల్గొన్నారు.

' అసభ్యంగా ప్రవర్తిస్తే సమాచారమివ్వండి'



కళాశాలలో మాట్లాడుతున్న ఎస్సై మోహన్ బాబు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే సమాచారమివ్వాలని మహబూబాబాద్ ఇన్‌చార్జీ షీటీం ఎస్సై మోహన్‌బాబు అన్నారు. విజ్ఞాన భారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై మట్లాడుతూ...మహిళలు, విద్యార్థినుల పట్ల దురుసుగా ప్రవర్తించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా సహించేదిలేదని పేర్కొన్నారు. అసభ్యకరంగా ప్రవర్తించే వారి సమాచారం 7901142009కు అందించాలని సూచించారు.

35వ రోజుకు చేరిన 'నేను సైతం' హరిత దీక్ష



చెరవు కట్టపై మొక్కలు నాటేందుకు వెళ్తున్న విద్యార్థులు

మహబూబాబాద్ టౌన్: నేను సైతం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన హరిత దీక్ష శుక్రవారం నాటికి 35వ రోజుకు చేరుకుంది. మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి చెరువు కట్టపై నేనుసైతం ఆధ్వర్యంలో విద్యాభారతి విద్యార్థులు ర్యాలీ చేపట్టి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నేను సైతం సంస్థ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి మహ్మద్ సలీమా మాట్లాడుతూ... విద్యార్థులు, యువకులు పుట్టిన రోజుల్లో బహుమతులకు బదులుగా మొక్కలను ఇచ్చి వాటిని నాటి సంరక్షించే విధంగా చూడాలని తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ సుభానీ, సభ్యులు ఆరిపాక రాజేష్, సమీర్, అరవింద్, వినయ్, అఖిల్, వినిత్, పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జీవవైవిధ్యయాజమాన్యకమిటీ సభ్యులు ధైద వెంకన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జగన్ కాలనీ, నందమూరి నగర్ కాలనీవాసులు, ఉపాధ్యాయులు, పోలీసులు శుక్రవారం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తండా రాములు, ట్రాఫిక్ సిబ్బంది పిట్టల గోపాల్, వీరస్వామి, శ్రీను మునిసిపాలిటీ సిబ్బంది నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, నారాయణ పాల్గొన్నారు.

హరితహారంలో భాగంగా ఫాతిమా హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వర్‌రావు మొక్కలు నాటారు. సకల జీవరాశులను, పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడలంటే నాటిన మొక్కలను రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వివేకానంద, స్కూల్ హెచ్ఎం నిర్మలజ్యోతి, సభాష్టి, సుధాకర్ పాల్గొన్నారు.

15వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

మహబూబాబాద్ టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పోలెపాక ఎల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు ఎస్సీ వర్గీకరణ మద్దతు ప్రకటించి మాదిగల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక వర్గీకరణకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని మండి పడ్డారు. దీక్షలో కనకయ్య, మహేందర్, కృష్ణ, రామరాజు పద్మ, భూక్య కైక, ముత్తమ్మ, సోమన్న, భాగ్యమ్మ, సులోచన, స్వరూప, లక్ష్మి, కృష్ణవేణి, కూర్చున్నారు.

ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై కౌన్సిలింగ్

మహబూబాబాద్ క్రైం : ఫారెస్టు కార్యాలయం సెంటర్‌లో ఆటోలను అడ్డదిడ్డంగా ఆపుతూ.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఆటో డ్రైవర్లకు శుక్రవారం ట్రాఫిక్ ఎస్సై రవీందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్ సమీపంలో కంట్రోల్‌రూం వద్ద సూచించిన పార్కింగ్‌లోనే ఆటోలను నిలపాలని చెప్పారు. ఆటో యజమానులు, డ్రైవర్లు సరైన పత్రాలు లేకుండ ఆటోలను నడుపొద్దని హెచ్చరించారు. సరైన పత్రాలు, లైసెన్సు లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్లపై నిలిపేటప్పుడు ఇతరవాహనాలకు ఇబ్బందులు కలుగకుండ రోడ్డు చివరన ఆపుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై-2 లవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై రవీందర్

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

నిర్మించుకోకుంటే రేషన్, పింఛన్, విద్యుత్ కట్

ఇన్‌-చార్జీ మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఇన్‌చార్జీ మునిసిపల్ కమిషనర్ గండికోట భాస్కర్‌రావు అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ ఆఫీస్‌లో ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా ప్రతీ ఇంటికి ఓ మరుగుదొడ్డి నిర్మించాలనే ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మొదటి దశ నిర్మాణం పూర్తి చేసిన వారికి రూ.6 వేలు, మరుగుదొడ్డి పూర్తిగా నిర్మాణం చేసిన తర్వాత మరో రూ.6 వేల చొప్పున కలిపి మొత్తం రూ.12 వేలు చెలించనున్నట్లు చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టని ఇంట్లో పింఛన్, రేషన్, విద్యుత్ కనెక్షన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఈ ఉపేందర్, మేనేజర్ డి.రాజన్న, పట్టణ భవన నిర్మాణ మేస్త్రీలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘాన్ని బలోపేతం చేయాలి

సంఘం నియోజకవర్గ నాయకుడు వెంకటచారి

చిన్నగూడూరు: స్పీకర్ సిరికొండ మధుసూధనచారి నేతృత్వంలో విశ్వబ్రాహ్మణ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆసంఘం నియోజకవర్గ నాయకుడు కంత్రోజు వెంకటచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6న హైదరాబాద్ సమావేశం పేరిట కొంతమంది నాయకులు చేస్తున్న ఆర్భాటం నమ్మవద్దని కోరారు. పదవుల వ్యామోహంతో కొందరు నేతలు సంఘంలో వర్గాలు చేయ చూస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కేసోజు బిక్షమచారి, అనుమూల సుధాకరచారి, తంగలపల్లి పూర్ణ చారి, చౌడోజు వీరభద్రచారి పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి రూ. 5వేల కోట్లు కేటాయించాలి



మరిపెడ ప్రచార జాతలో మాట్లాడుతున్న గౌని వెంకన్న

గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, వెంకన్న

మరిపెడ: గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని ఆసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గునిగంటిమోహన్, గౌనివెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్ధార్‌పాపన్న యాదిలో సామాజిక న్యాయం-సమగ్రాభివృద్ధికై ప్రచారయాత్ర శుక్రవారం మండలంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 18న ప్రతి గ్రామంలో పాపన్న జయంతిని నిర్వహించాలన్నారు. నూతనకల్లు విధానాన్ని రూపొందించాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు. కార్యక్రమంలో వెంకన్న, గంధశిరి శ్రీనివాస్, లింగయ్య, భిక్షం, నారాయణ, వీరభద్రం, జనార్ధన్, వీరన్న, రామ్మూర్తి, వెంకన్న, మల్లేషం, పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం రూ. 5వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార యాత్ర శుక్రవారం మండలంలో కొనసాగింది. కార్యక్రమంలో డొనికని రామన్న, గంధసిరిశ్రీను, పాపయ్య, ఉప్పలయ్య, వెంకన్న, హరీష్, రాములు, యాకయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గౌని వెంకన్న విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్ధార్ పాపన్న యాదిలో సామాజిక న్యాయం-సమగ్రాభివద్ధికై నిర్వహిస్తున్న జీపు జాతలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మోహన్, గండి వెంకట నారాయణగౌడ్, చీకటి శ్రీను, చీకటి మహేష్, వీరన్న, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ ఓటమి ఖాయం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి



కుమ్మరికుంట్లలో సమావేశంలో మాట్లాడుతూన్న డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో రెడ్యానాయక్ ఓటమి ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రమంత్రిగా రెడ్యానాయక్ ఎదిగారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని 2019 ఎన్నికల్లో తమ అభ్యర్థిగా జాటోతు రాంచందర్‌నాయక్ బరిలో ఉంటారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి అయిన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందలేదన్నారు. మిషన్ భగీరథ కమీషన్ల వ్యవహారంగా మారిందన్నారు. కార్యక్రమంలో జాటోతు రాంచందర్‌నాయక్, గుగులోతు భట్టునాయక్, మహబూబాబాద్ జడ్పీటీసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రోద్బలంతో రాంచందర్‌పై కేసు

మరిపెడ: టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోత్ రాంచందర్‌నాయక్‌పై కేసు నమోదు చేశారని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రజావైద్యశాల పేరిట నియోజకవర్గ ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు రామచంచర్‌నాయక్ ఆస్పత్రి ఏర్పాటు చేశారన్నారు. మండల కేంద్రానికి చెందిన ఓవ్యాపారి ఇంటికి నెలకు రూ. 36వేల కిరాయి చొప్పున మాట్లాడుకుని అడ్వాన్స్‌గా రూ.1లక్ష80వేలు ఇచ్చాడన్నారు. రామచందర్ ప్రజావైద్యం చేస్తే తాము ఎదగలేమనే భయంతో టీఆర్ఎస్ ముఖ్యనేతలు వ్యాపారిని బెదిరించి రామచందర్ అక్రమంగా ఇంటిని ఆక్రమించుకున్నట్లు కేసు బనాయించారన్నారు. ఈకుట్ర వెనుక ఎమ్మెల్యే రెడ్యానాయక్ హస్తం ఉందన్నారు. పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లో 50 మంది చేరిక

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామచంద్రునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.కార్యక్రమంలో వెంకన్న, భట్టూనాయక్, ఐలమల్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

ఐసీడీఎస్ జిల్లా అధికారిణి స్వర్ణలత లెనినా



సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణలత లెనినా

తొర్రూరు: తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ జిల్లా అధికారిణి స్వర్ణలత లెనినా అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన 30 నుంచి 60 నిమిషాలలోపు పాలను పట్టించాలని కోరారు. బిడ్డ పేగుల నుంచి విసర్జకాలను తొలగించడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఉపయోగపడుతాయన్నారు. ఆధునిక జీవన విధానం వల్ల అనేక మంది తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకపోవడంతో రోగాల బారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు ఆర్‌డీవో కృష్ణవేణి మాట్లాడుతూ తల్లిపాలపై అంగన్‌వాడీలు, ఎఎన్‌ఎంలు గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రామారావు మాట్లాడుతూ ఐసీడీఎస్, వైద్య సిబ్బంది కృషి వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నె సోమయ్య, సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, అంగన్‌వాడీ రిజినల్ ఆర్గనైజర్ భారతీరెడ్డి, సీడీపీవో లక్ష్మి ప్రసన్న, ఏసీడీపీవో శైలజా, వైద్యులు శ్రీకళ, మీరజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, ఆశాదేవి, నీరజా, వాహిని, వెంకటరమణ, సుధా, జ్యోతి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరడం అవాస్తవం

మరిపెడ: మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన సీపీఎం కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరడం అవాస్తవమని ఆపార్టీ మండల కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్‌లో ఎవరు చేరలేదన్నారు. ఇటీవల కాలంలో పార్టీ నిర్వహించిన మహజన పాదయాత్ర ఘన విజయం సాధించడంతో సీపీఎంపై టీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఐనాల పరుశురాములు, బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, అనంతాచారి, దేవయ్య, రమేష్, యామిని పుల్లయ్య, మల్లయ్య, వెంకన్న, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇమామ్‌సాహెబ్ పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

మరిపెడ: ఈనెల 10న నిజామాబాద్ జిల్లా పోచంపాడులో జరుగనున్న ఎస్సారెస్పీ పునర్జీవ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మరిపెడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం నుంచి సుమారు 3వేల మంది రైతులు బహిరంగ సభకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీనివాస్, జడ్పీటీసీ బాల్నె మాణిక్యం, సర్పంచ్ పానుగోతురాంలాల్, టేకుల యాదగిరిరెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, గుగులోతు వెంకన్న, వస్రాం, నర్సింహరెడ్డి, దామోదర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

లాలీతండాలో తీజ్ వేడుకలు

నర్సింహులపేట: మండలంలోని ముంగిమడుగు శివారు లాలీ తండాలో తీజ్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుల పెద్దలు గుగులోతు రాంజీ, బాబురావు, లచ్చిరాం, గుగులోతు రవీందర్ నాయక్ పర్యవేక్షణలో తండాకు చెందిన పెళ్లి కాని యువతులు గోదుమ నారుతో కూడిన బుట్టలను ఊరేగించి సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేసి తీజ్ వేడుకలు నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ యూసుఫ్ జాహెద్

తొర్రూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ యూసుఫ్ జాహెద్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లోని బీసీలు, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల కోసం రాయితీల ద్వారా వివిధ యూనిట్లకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రూ.25లక్షలు, పది లక్షల యూనిట్లను సైతం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 18ఏళ్ల నిండిన వారు కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీంలో భాగంగా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. కేంద్రం అందిస్తున్న ప్రోత్సహాకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు రేహన్, షాహిద్, ఫరూఖీ, అజీం, జలీల్, అమీర్, యూసుఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూసుఫ్ జాహెద్

ఘనంగా వరలక్ష్మి వ్రతం



తొర్రూరు: శ్రావణమాసంలో తొలి శుక్రవారం రోజున మహిళలు ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుకలో పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి మాత ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో లక్ష్మీదేవి కటాక్షం కోసం కలుశస్థాపన, లక్ష్మి గణపతి పూజ, శ్రీచక్ర ఆరాధన, నైవేద్య సమర్పన, ఎర్రని ద్రవ్యాలతో పూజలు నిర్వహించారు.

మండలంలోని మాటేడు గ్రామంలో శంభులింగేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం వేడుకలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో గౌతమి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగవాణి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో శాంత, మంజుల, లత, పూజారి అశోక్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి, తిరుపతమ్మతల్లి ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం పురష్కరించుకోని శివాలయంలో అర్చకులు దేవేంద్రశర్మ, తిరుపతమ్మతల్లి ఆలయంలో అర్చకులు కేశవగుప్తా పూజలు నిర్వహించారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: మండలంలో శ్రావణ శుక్రవారం పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత, రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర దంపతులు పూజలో పాల్గొన్నారు.



రైతులు భూములను పహణీలో సరిచేసుకోవాలి

జేసీ దామోదర్‌రెడ్డి

నెల్లికుదురు : రైతులు తమ భూములకు పట్టాలు చేయించుకుని పహణీలో సరిచేసుకోవాలని జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి తెలిపారు. నెల్లికుదురు మండలంలోని కాచికల్ గ్రామంలో రెవెన్యూ రికార్డు ప్యూరిఫైడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. రైతుల యొక్క భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేసీ మాట్లాడు తూ గతంలో గ్రామాల్లో భూముల క్రయ విక్రయాలు చేసుకొని తెల్ల కాగితాలపై రాసుకునే వారని, పట్టాలు చేసుకోకుండా సాగు చేసుకునే వారని దీంతో భూవివాదాలు చోటు చేసుకునేవన్నారు. భూముల యొక్క వివరాలు సక్రమంగా ఉండేవి కావన్నారు. భూమి వివరాలు సవరించడానికి ప్రభుత్వం రెవెన్యూ రికార్డు ప్యూరిఫైడ్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.

రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించి భూములను పహణీలో సరిచేసుకోవాలన్నారు. చిన్నానాగారం గ్రామంలో భూముల వివరాలు సక్రమంగా లేకపోవడంతో వివాదాలు చోటుచేసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘనపురం సోమయ్య, నెల్లికుదురు సర్పంచ్ కస్తూరి శ్రీను, తహసీల్దార్ వేణుగోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి వీఆర్వో అల్లాబాస్ పాల్గొన్నారు.

కాచికల్ గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ దామోదర్‌రెడ్డి

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: గౌతంనందా, నిన్ను కోరి, ఫిదా, నక్షత్రం, డున్‌కిర్క్
వెంకట్రామ: నక్షత్రం
రాధిక: దర్శకుడు
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్
జెమిని స్క్రీన్-1: గౌతంనందా
జెమిని స్క్రీన్-2: నిన్నుకోరి
రామకృష్ణ: గ్రీన్‌కార్డ్

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: గౌతంనందా
శ్రీ విజయ: నక్షత్రం
శ్రీదేవి మాల్: నక్షత్రం, దర్శకుడు
శ్రీదేవి మాల్: ఫిదా, వాసుకి

కాజీపేట

భవాని: ఫిదా
శాంభవి: గౌతంనందా

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : గౌతమ్‌నందా
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : దర్శకుడు

కేసముద్రం

మోహన్ : నక్షత్రం

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : నిన్నుకోరి

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నగరంలో వృద్ధుడి దారుణ హత్య

అల్లుడే హతమార్చాడంటున్న కుటుంబసభ్యులు

కన్నీరుమున్నీరైన భార్యాబిడ్డలు

హన్మకొండ మాదిరెడ్డికుంట ఏరియాలో ఘటన

నిందితుల కోసం పోలీసుల వేట

వరంగల్ అర్బన్ క్రైం : హన్మకొండ రెడ్డి కాలనీ సమీపంలోని మాదిరెడ్డికుంటలో శుక్రవారం మధ్యాహ్నం సుద్దపెల్లి సాంబయ్య(63) అనే విశ్రాంత ఎంజీఎం ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యాడు. నిందితులు కత్తితో మెడను కోసి అత్యంతకిరాతకంగా అంతమొందించారు. హన్మకొండ పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండ యాదవ నగర్‌కు చెందిన సాంబయ్యకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు కృష్ణ ప్రసాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాగా, కుమార్తెలు శోభ, జ్యోతి ఎంజీఎం ఆస్పత్రిలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నారు. సాంబయ్య ఎంజీఎంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసి నాలుగు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందాడు.

అతని చిన్నకుమార్తె జ్యోతిని 8 ఏళ్ల క్రితం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బెల్లి మహేందర్ అనే వ్యక్తికిచ్చి వివాహం జరిపించాడు. కొద్దిరోజుల పాటు వారు బాగానే ఉన్నారు. అయితే సాంబయ్య ఇద్దరు బిడ్డలకు తాను ఉంటున్న ప్రాంతంలోనే చెరో ఇల్లు కట్టించి ఇచ్చాడు. కానీ, అల్లుడు మహేందర్‌కు ఇక్కడ ఉండడం ఇష్టం లేకపోవడంతో పలుమార్లు పోలీస్‌స్టేషన్లు, పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అయినా అతని తీరులో మార్పు రాలేదు.

కొద్ది రోజుల క్రితం పెద్దమనుషుల తీర్మానం మేరకు మహేందర్ హన్మకొండలోనే ఉండాలని నిర్ణయించారు. ఓ పత్రికలో మహేందర్‌ను ఏజెంటుగా డిపాజిట్ కట్టి పెట్టించాడు. ఆయనకు ఇక్కడ ఉండి పనిచేయడం ఇష్టం లేకపోవడంతో ఆరేళ్లుగా గొడవలు జరుగుతున్నట్టు వారు చెప్పారు. అల్లుడితో తలెత్తిన తగాదా తన ప్రాణాల మీదకు వస్తుందని సాంబయ్య ఎన్నడూ ఊహించలేదు.

అయితే చిన్నకుమార్తె జ్యోతి కొడుకుతో తల్లిదండ్రుల వద్దనే ఉంటుంది. ఈక్రమంలో సాంబయ్య శుక్రవారం మధ్యాహ్నం మాదిరెడ్డికుంట వద్ద గల ఓ ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్న మనవడు దీక్షిత్‌కు టిఫిన్ ఇచ్చి తిరిగి ఇంటికి వస్తున్నాడు. స్కూల్ సమీపంలో కాచుకుని ఉన్న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వస్తున్న సాంబయ్య కళ్లలో కారం చల్లగా అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో వారు కత్తితో మెడపై పొడిచి సాంబయ్యను దారుణంగా హత్య చేశారు. కొద్దిక్షణాల్లోనే నిందితుడు పారిపోయినట్టు తెలిపారు.

ఈవిషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు.హన్మకొండ ఏసీపీ మురళీధర్, సీఐ సంపత్‌రావు వెంటనే డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు. కాగా, సాంబయ్యను హత్య చేసింది అల్లుడు మహేందర్, అతని స్నేహితులని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నటికైనా నాన్నను చంపేస్తానని, డబ్బుల కోసం తరచూ వేధించేవాడని కుమార్తె జ్యోతి కన్నీరుపెట్టింది. సాంబయ్య కుటుంబం నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన సమీపంలో ఓ ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరా పుటేజీలను సేకరించి నిందితున్ని గుర్తించే పనిలో పడ్డారు. సాంబయ్య హత్యకు ఒక రోజు ముందుగానే మహేందర్ తన స్నేహితులతో పాలకుర్తిలో మాట్లాడినట్టు విశ్వసనీయ సమాచారం. భార్య జ్యోతి జీతం, తనకు వచ్చే డబ్బులు, ఏటీఎం కార్డు ఇవ్వడం లేదని మామను హతమారుస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని మాట్లాడినట్టు సమాచారం.



ఘటనా స్థలిలో సాంబయ్య మృతదేహం వద్ద డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ నిపుణులు

నిందితులు ఉపయోగించిన గ్లౌజులు లభ్యం

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : సాంబయ్యను హత్య చేసిన నిందితులు ఘటనా స్థలానికి కొద్దిదూరంలో బావిలో గ్లౌజులు పడేసి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. హత్య చేసిన నిందితులు తెలివిగా తప్పించుకునేందుకు ఈ ప్రయత్నం చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్యలో పాల్గొన్నది ఒక్కరా? లేక ఇద్దరా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. స్వయంగా ఎస్బీ(స్పెషల్ బ్రాంచి) పోలీసు అధికారులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునే కోణంలో కూపీ లాగుతున్నారు. ఇంకా హత్య జరిగిన ప్రదేశానికి కొంత దూరంలో ఒకరి ఇంటి ముందు అమర్చిన సీసీ కెమెరాల్లో నిందితుల ఆనవాళ్లు కనిపెట్టినట్టు తెలిసింది. సీసీపుటేజీలను సేకరించి నిపుణులతో పరిశీలిస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. హత్య చేసిన తర్వాత కత్తిని అక్కడే వదిలివేయడంతో ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అక్కడి ఆనవాళ్లను సేకరించారు. పోలీసు జాగిలాలు హత్య ప్రదేశం నుంచి రెడ్డికాలనీ వైపునకు వెళ్లడంతో పోలీసులు అటువైపు దృష్టి సారించారు. ఈ హత్యపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు వాడిన కత్తి



బావిలో ఉన్న గ్లౌజులు



రైల్వేస్టేషన్‌లో తినుబండరాల స్టాల్‌ను తనిఖీ చేస్తున్న ఏసీఎం కమలాకర్‌రెడ్డి

రైల్వేస్టేషన్‌లో స్టాల్స్‌ను తనిఖీ చేసిన ఏసీఎం

గిర్మాజిపేట(వరంగల్) : వరంగల్ రైల్వే స్టేషన్‌లో తినుబండారాల స్టాల్స్‌ను సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ సహాయ కమర్షియల్ మేనేజర్(టికెట్ చెకింగ్) కమలాకర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఆయన మూడు ప్లాట్‌ఫారాలపై ఉన్న తినుబండారాల స్టాల్స్‌తో పాటు మొదటి ప్లాట్‌ఫారంపై ఉన్న ఆహార పదార్థాల క్యాంటిన్ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు, టిఫిన్లు, తినుబండారాల నాణ్యత, విక్రయ ధరలను పరిశీలించారు. ప్రయాణికులకు నాణ్యమైన ఆహారపదార్థాలు, తినుబండారాలను రైల్వేశాఖ నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని స్టాల్స్, క్యాంటిన్ నిర్వాహకులకు ఏసీఎం సూచించారు. అనంతరం టికెట్ తనిఖీ బృందంతో కలిసి కొద్దిసేపు స్టేషన్‌లో టికెట్ తనిఖీలు చేశారు. ఆ తరువాత ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, ముఖ్య కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్, ముఖ్య కమర్షియల్ సూపర్‌వైజర్‌రాంనాయక్, ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు విధుల్లో చేరనున్న నలుగురు డీసీసీబీ అధికారులు

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జరిగిన అక్రమాలపై చేపట్టిన విచారణలో నలుగురు అధికారులపై గత నెలలో సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు(డీజీఎం పి.శ్రీనివాస్, ఏజీఎంలు స్రవంతి, మధు, హన్మకొండ బ్రాంచ్ నుంచి డీసీసీబీకి బదిలీ అయిన మేనేజర్ విజేందర్‌రెడ్డి) హైకోర్టును ఆశ్రయించారు. వీరి సస్పెన్షన్‌ను సస్పెండ్ చేస్తూ కోర్టు నలుగురు అధికారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుతో వీరు తిరిగి విధుల్లో చేరేందుకు మార్గం సుగుమమైంది. కోర్టు తీర్పు ఉత్తర్వులు వెల్లడైనందున నలుగురు అధికారులు శనివారం విధుల్లో చేరే అవకాశం ఉంది.

నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

హన్మకొండ టౌన్ : జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు హన్మకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరుగనున్నాయి. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు జరిగే సమావేశాల్లో 1నుంచి 7వ స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సభ్యులు చర్చించనున్నారు. ఈ సమావేశాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఐదు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొననున్నారు.

ఆసక్తి చూపని జడ్పీటీసీలు..

జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు హాజరయ్యేందుకు జడ్పీటీసీలు ఆసక్తి చూపడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను నేరుగా మంజూరు చేస్తుండటంతో జడ్పీటీసీలకు నిధుల కొరత ఏర్పడింది. దీంతో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేని దుస్థితి నెలకొంది. పైసా పనిచేయలేని జడ్పీటీసీలు గ్రామాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. స్థానిక సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్న జడ్పీటీసీలు జడ్పీ సమావేశాలకు హాజరవుతున్నప్పటికి నామమాత్రపు చర్చలకు పరిమితమవుతుండటం విశేషం.

ఎమ్మెల్యేలు, ఎంపీలూ గైర్హాజరు..

స్థాయీ సంఘసమావేశాల్లో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఏ రోజు కూడా హాజరైన దాఖలాలు లేవు. స్థానికంగా ఉంటున్నప్పటికి స్థాయీ సంఘ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపడం లేదు. మినీ అసెంబ్లీగా పిలువబడే ఈ సమావేశాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకుని జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదం తీసుకోవడం జరుగుతుంది. ప్రతీ ప్రభుత్వ శాఖ నుంచి అమలయ్యే పథకాలను ఈ సమావేశాల్లో చర్చించడం జరుగుతుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన జడ్పీ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎంపీలు గైర్హాజరవుతుండటం విమర్శలకు తావిచ్చినట్లు అవుతుంది.

ప్రతీ ఒక్కరు భద్రతా సూచనలు పాటించాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు

రెవెన్యూ కాలనీ(హన్మకొండ) : విద్యుత్ ప్రమాదాల నివారణకోసం ప్రతీ ఒక్కరు భద్రతా సూచనలు పాటించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం పంపుసెట్లను వాడుతున్నప్పుడు మోటార్లను, పైపులను, ఫుట్‌వాల్స్‌ను ఏమరపాటులో తాకవద్దన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, మరమ్మతు చేయడం, ఏబీ స్విచ్‌లను ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమని తెలిపారు. మోటారు పంపుసెట్లను సొంతంగా మరమ్మతు చేయవద్దన్నారు. స్టార్టర్లను పొడి ప్రదేశంలో మోటారుకు దగ్గరగా అమర్చుకోవాలని సూచించారు. మోటార్లపై రక్షణ కవచంతో పాటు వర్షం, తేమ తగలని చోట ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ నిమిత్తం, గృహాల్లో అతుకులు లేని సర్వీస్ వైర్‌ను ఉపయోగించాలని అన్నారు. దండెం, వైర్లను విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతంలో కలపరాదని చెప్పారు. వర్షాలు కురినపుడు తడి సిన విద్యుత్ స్తంభాలు, తడిసిన ఉపకరణాలను తాకవద్దని తెలిపారు. ఎవరికైనా పొరపాటున విద్యుత్ షాక్ సంభవిస్తే రక్షించాలనే ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తులను ముట్టుకోరాదని సూచించారు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని వస్తువులను వాడాలన్నారు. సెల్‌ఫోన్‌ను చార్జింగ్ చేస్తూ మాట్లాడవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లైన్‌మన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఏఈల ఫోన్ నెంబర్లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4250028, 1912కు ఫోన్ ద్వారా అందించాలని సీఎండీ గోపాల్‌రావు తెలిపారు.

కాంగ్రెస్ నేతలు పిశాచులే

టీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదు

ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆగ్రోస్ చైర్మన్ లింగంపెల్లి కిషన్‌రావు

హన్మకొండ టౌన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు కాంగ్రెస్ నేతలు ముమ్మాటికి పిశాచులేనని ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. హన్మకొండలోని టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్‌పై కేసీఆర్ ధ్వజమెత్తడం సమంజసమేనని అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జీవన్‌రెడ్డి, అరుణ విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్ నేతలకు టీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. త్యాగాలకు ప్రతిరూపమైన కేసీఆర్ ఏ రోజు పదవుల కోసం పాకులాడలేదని కిషన్‌రావు స్పష్టం చేశారు. నేరెళ్ల సంఘటనను రాద్ధాంతం చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. నేరెళ్ల విషయమై ఆరోపణలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి టీడీపీ హయాంలోని చుండూరు, కారంచేడు ఘటనలు గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం ఈ నెల 10న 'చలో శ్రీరాంసాగర్' పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహబూబాబాద్, డోర్నకల్,వర్ధన్నపేట, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల నుంచి రైతులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాలకు 500 బస్సులను సమకూర్చనున్నట్లు తెలిపారు. ఈ సభ విజయవంతానికి గాను హన్మకొండలోని నందన గార్డెన్స్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఈటల రాజేందర్, మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని ఆయన వివరించారు.

ఈ సమావేశంలో నాయకులు జన్ను జఖార్య, మరుపల్లి రవి, చింతం సదానందం, సేవెల్ల సంపత్, రహీమున్నీస, రేఖానాయక్ తదితరులు పాల్గొన్నారు.

7న శ్రీకాళేశ్వర ఆలయం మూసివేత

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని మండలంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు ఉప ఆలయాలను సోమవారం మూసివేయనున్నట్లు ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మూసివేసి మంగళవారంఉదయం 4గంటలకు ఆలయం తెరవనున్నట్లు ఆయన వెల్లడించారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

గణపురం(జయశంకర్ జిల్లా): గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ) మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంటులో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబులు పగిలిపోవడంతో అధికారులు ప్లాంటును నిలిపివేశారు. గత నెల 25న, ఈనెల 1వ తేదీన బాయిలర్ ట్యూబుల సమస్యతో ప్లాంటు నిలిచిపోయింది. ప్లాంటులో పది రోజుల్లోనే మూడోసారి బాయిలర్ ట్యూబుల సమస్య ఏర్పడడంతో విద్యుత్‌ను నిలిపివేశారు. కాగా, ప్లాంటులోని బాయిలర్ ట్యూబులకు అధికారులు శనివారం ఉదయం మరమ్మతులు చేసి రాత్రికి విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు.

కేటీపీపీలో కార్మికుడి ఆత్మహత్యాయత్నం

గణపురం(జయశంకర్ జిల్లా): గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ)లో ఉమాశంకర్ అనే కార్మికుడు శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మల్లారెడ్డి అనే సబ్ కాంట్రాక్టర్ వద్ద ఉమాశంకర్ కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ప్రభుత్వం రెండు రోజుల క్రితం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తున్నట్టు ప్రకటించగా జాబితాలో తన పేరు లేకపోవడంతో కాంట్రాక్టర్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఎంతో కాలంగా ప్లాంటును నమ్ముకొని బతుకుతున్న తమకు అన్యాయం చేశారంటూ ఉమాశంకర్ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సహచర కార్మికులు వెంటనే అడ్డుకున్నారు.

ఐటీఐ పరీక్షలకు 121 మంది గైర్హాజరు

కాకతీయ కాలనీ(హన్మకొండ): నగరంలోని హన్మకొండ, వరంగల్ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ) కేంద్రాల్లో జరుగుతున్న వార్షిక పరీక్షల రెండో రోజైన శుక్రవారం 121 మంది గైర్హాజరయ్యారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో సెమిస్టర్ విధానంతో పరీక్షలు నిర్వహిస్తుండగా ఉదయం రెండో సంవత్సరం విద్యార్థులు, మధ్యాహ్నం మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 1,205 మందికి 1,084 మంది పరీక్షలకు హాజరయ్యారు.



వరంగల్ కాశిబుగ్గలో ధర్నా నిర్వహిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

● **ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దయాకర్** ● **కాశిబుగ్గలో ఎంఎస్ఎఫ్ నేతల ధర్నా**

వరంగల్ టౌన్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ కాశిబుగ్గ జంక్షన్‌లో శుక్రవారం ఎంఎస్ఎఫ్ వరంగల్ అర్బన్ జిల్లా కో-ఇంచార్జి మంద భాస్కర్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం మౌనం పాటించడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడి ఈపార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేలా చేసి ఆమోదింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 9న కలెక్టరేట్ దిగ్బంధం, 11న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, మధు, దివ్య, శ్రావణి, సంధ్య, కళ్యాణి, కవిత, అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వర్సిటీపై పార్లమెంటులో ఎంపీ ప్రస్తావన

ములుగు (జయశంకర్ జిల్లా) : ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు కేటాయించబడిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం అంశాన్ని మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంటులో శుక్రవారం ప్రస్తావించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఏర్పాటు బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో సీతారాంనాయక్ తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలపై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి అన్ని రకాలుగా సహకరిస్తున్నప్పటికీ గుర్తింపు లభించడం లేదని అన్నారు. హార్టికల్చర్, ట్రైబల్ యూనివర్సిటీలతో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. తక్షణమే వాటిపై నిర్ణయం తీసుకోవాలని ఎంపీ సీతారాంనాయక్ కోరారు. కాగా, మూడు రోజుల క్రితం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం ములుగు శివారులో కేటాయించనున్న ప్రభుత్వ భూములను స్థానిక సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్ పరిశీలించిన నేపథ్యంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుండగా పార్లమెంటులో ఎంపీ ఇదే విషయమై చర్చించడం విశేషం.

హత్య కేసులో ఆరుగురి అరెస్టు

తుపాకి, మూడు సెల్‌ఫోన్లు, లెటర్ ప్యాడ్స్, నగదు స్వాధీనం

కక్షతోనే యాకయ్య హత్య

పరారీలో ఐదుగురు నిందితులు

సమావేశంలో ఎస్పీ కోటిరెడ్డి వెల్లడి



తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసులో నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ కోటిరెడ్డి

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా) : దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కొంపెల్లి యాకయ్య(32) అనే వ్యక్తిని తుపాకితో కాల్చి చంపిన కేసులో శుక్రవారం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని బయ్యారం మండలం సమీపంలో సంచరిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు తొర్రూరులోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపుతూ హత్యకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు.

దంతాలపల్లికి చెందిన తండా ఉపేంద్ర, కుమ్మరికుంట్లకు చెందిన కొంపెల్లి యాకయ్య మధ్య గ్రామాల్లో పంచాయతీల తీర్మానాల్లో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఈ క్రమంలో యాకయ్యపై కక్ష పెంచుకున్న ఉపేంద్ర అతన్ని హతమార్చాలనినిర్ణయించుకుంది. దీంతో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బత్తుల ప్రదీప్‌కు విషయం తెలపడంతో స్నేహితులైన ఖమ్మం జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు రావుల శ్రీను అలియాస్ జగదీష్, మునిసిపాలిటీ కార్మికుడు పసుల లింగయ్య, నేలకొండపల్లికి చెందిన బర్ల జయమ్మ, సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన కుంచం లింగయ్య, ఆటో డ్రైవర్ శామకూరి నారాయణ దంతాలపల్లిలోని ఉపేంద్ర ఇంటి వద్ద గత జూన్ 26న పథకం రూపొందించుకున్నారు. ప్రతీ రోజు యాకయ్య గ్రామంలోని చిన్నబోయిన ధనమ్మ ఇంటికి మద్యం తాగడానికి వస్తుండగా అక్కడే హతమార్చాలని నిర్ణయించుకున్నారు. అదే రోజు రావుల శ్రీను అలియాస్ జగదీశ్, పసుల లింగయ్య మద్యం కొట్టు వద్దకు చేరుకోగా కాపలాగా నారాయణ వ్యవహరించారు. మద్యం మత్తులో ఉన్న యాకయ్యను తుపాకితో హతమార్చి ఆటోలో పరారయ్యారు. దంతాలపల్లి ద్వారా మరిపెడకు చేరుకొని ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, బెస్తంవారిపేట, హైదరాబాద్‌కు అడ్డాలను మారుస్తూ తప్పించుకు తిరిగినట్లు తెలిపారు.

ఈ క్రమంలో జిల్లా పరిధిలోని బయ్యారం మండలం సమీపంలో ప్రధాన నిందితురాలు తండా ఉపేంద్ర, పసుల లింగయ్య, బర్ల జయమ్మ, ఆటోడ్రైవర్ శామకూరి నారాయణ, రేపోణి మాజీ సర్పంచ్ గుండగాని లింగయ్య, రేపోణి గ్రామ సర్పంచ్ రాగి రామ్మూర్తిలు సంచరిస్తుండగా అరెస్టు చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. కాగా, హత్యకు ఉపయోగించిన తుపాకిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మ్యాగ్జిన్ మాత్రం పరారీలో ఉన్న నిందితుడి వద్ద ఉందన్నారు. అలాగే ఆరు ఖాళీ లెటర్ ప్యాడ్స్, రూ.10వేల నగదు, హత్యకు వినియోగించిన ఆటోను సీజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అయితే యాకయ్యది అనుమానాస్పద మృతిగా భావించగా, పోస్టుమార్టంలో తలల్లో బుల్లెట్ లభించడం, జేబులో సీపీఐ(ఎంఎల్) సూర్యాపేట జిల్లా నల్గొండ కార్యదర్శి జగదీష్ పేరిట లెటర్ ప్యాడ్ లభ్యం కావడంతో హత్య కేసుగా నమోదు చేసి మిస్టరీని ఛేదించామని తెలిపారు.

పరారీలో ఐదుగురు నిందితులు..

యాకయ్యపై కాల్పులు జరిపిన ప్రధాన నిందితుడు రావుల శ్రీను అలియాస్ జగదీశ్, సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన కుంచం లింగయ్య, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బత్తుల ప్రదీప్, పాల్వంచకు చెందిన రామకృష్ణ, రాజమండ్రికి చెందిన సాంసన్ జయరాజ్ అలియాస్ చంటి పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వీరందరని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. కాగా, తొర్రూరు డీఎస్పీ రాజారత్నం ఆధ్వర్యంలో సీఐ వి.చేరాలు, ఎస్సైలు పవన్, వెంకటేశ్వర్లు, రమణమూర్తి, నగేష్, రాజ్‌కుమార్, స్పెషల్ బ్రాంచి సీఐ శ్రీనివాసరాజుతో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. వారందరికి రివార్డులు అందించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

'విచారణ పేరుతో మధును చిత్రహింసలకు గురి చేస్తున్నారు'

గార్ల: ఎన్డీ అజ్ఞాత దళనేత రీజియన్ కార్యదర్శి మధును విచారణ పేరుతో పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం నిలిపివేయాలని ఎన్డీ డివిజన్ నాయకుడు జి. సక్రు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మధుపై ఉపా, రాజద్రోహం కేసులు నమోదు చేయడం కుట్రలో భాగమేనన్నారు. కోర్టులో హాజరు పర్చిన తర్వాత కూడ విచారణ పేరుతో బయటకు తెచ్చి మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన న్యూడెమోక్రసీకి కేసీఆర్ ఇచ్చిన కానుక ఇదేనా అని ప్రశ్నించారు. ఉద్యమ ద్రోహులను చంకనపెట్టుకొని తెలంగాణ ఉద్యమ కారులను మాత్రం జైళ్ల పాలుచేస్తున్నారని ఎద్దేవా చేశారు. మధుపై కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పబ్లిక్ వాయిస్..

మూఢనమ్మకాల నివారణపై చైతన్య సదస్సులు నిర్వహించాలి



బానోతు భాస్కర్, చిన్నగూడూరు

తండాల్లోని గిరిజనుల అమాయకత్వం ఆసరాగా చేసుకుని కొంతమంది దొంగబాబాలు సొమ్ము చేసుకుంటున్నారు. మూఢనమ్మకాల నివారణకు ప్రభుత్వం గిరిజన తండాల్లో శాస్త్రీయతను పెంపొందించే చైతన్య సదస్సులు నిర్వహించాలి. వ్యక్తిత్వ వికాసంపై గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా సెమినార్‌లు నిర్వహించాలి.

\- చిన్నగూడూరు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

డోర్నకల్ : మండల కేంద్రంలోని సుభాష్ వీధిలో షిరీడీ సాయిబాబా ఆలయం, పద్మావతి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ కుంకుమార్చన వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పేద మహిళలకు ఆలయ నిర్వాహకులు బాషబోయిన జగదీష్ పూజా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. పూజలో పాల్గొన్న మహిళలందరికి ప్రత్యేక బహుమతులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, బాషబోయిన శ్రీనివాస్, స్టేషన్ మాస్టర్ హరిరాం, మాజీ ఎంపీటీసీ కందుల విక్రంబాబు పాల్గొన్నారు.



డోర్నకల్ లో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు



గార్లలో వరలక్ష్మి వ్రత పూజ చేస్తున్న మహిళలు

గార్లలో..

గార్ల: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని వరలక్ష్మీ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి పట్టువస్త్రాలు, పూలు పండ్లతో పూజా మండపంలో ప్రతిష్టింప జేశారు. ఆలయ పూజారి కాండూరి లక్ష్మీనారాయణాచార్యులు శ్రావణ మాస వైశిష్ట్యాన్ని వరలక్ష్మీవ్రత కథను భక్తులకు వివరించారు. భక్తులు వొబిలిశెట్టి నాగేశ్వరావు, కట్టా కృష్ణ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించగా పార్వతి, కవిత, గాయిత్రి, తరంగిణి, మణిమాల తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

డోర్నకల్ : డోర్నకల్-గార్ల సరిహద్దుల్లోని మామిడితోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు డోర్నకల్ సీఐ ఎ.రాజయ్య శుక్రవారం తెలిపారు. పట్టుబడిన వారిలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఎఆర్ కానిస్టేబుల్ ఉన్నట్లు తెలిపారు. డోర్నకల్‌కు చెందిన కేశబోయిన మల్లేశం, పోటు రామారావు, రామకృష్ణ, గార్లకు చెందిన మూడు సీతారాం, బానోత్ రమేష్, బానోత్ శశిధర్ పేకాట ఆడుతున్నారనే సమాచారంతో వారిని అదుపులోకి తీసుకుని రూ.57,730 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

గార్లలో..

గార్ల : పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. చిన్న బంజరకు చెందిన ఆరుగురు వ్యక్తులు రహస్య స్థలంలో పేకాటాడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఆస్థావరంపై దాడిచేశారు. ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరివద్ద నుంచి రూ.600ల నగదు స్వాదీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్ వంశీధర్ తెలిపారు.

హలో.. హలో..

చిన్నగూడూరు మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్అనురాధాబాయి:	7995074791
ఎస్ఐ అరుణ్‌కూమార్ :	9948163650
వ్యవసాయధికార్లియాకయ్య:	9505505988
ఇన్‌చార్జి ఎంఈవో వెంకన్న:	8500885616
ఈజీఎస్ ఎపీఎం మంగమ్మ:	7095513625
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిప్రసన్న :	7095557126

\-చిన్నగూడూరు

మరిపెడ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్ అమర్‌నాథ్:	7995074795
ఎంపీడీవో, శ్యాంసుంధరమూర్తి:	9989336745
సీఐ, శ్రీనివాస్ :	9440904619
ఎస్సై, నరేష్ :	9440904648
ఎస్సై, నందీప్:	9908409595
ఎవో చట్ల యాకయ్య :	7288894745
ఎంఈవో బూర వెంకన్న:	85008 85616

\-మరిపెడ

కట్టుకాల్వకు మరమ్మతులు జరిపించాలి

గార్ల: ముల్కనూరు కట్టుకాల్వకు సత్వరమే మరమ్మతులు జరిపించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముల్కనూరు కూలిన కట్టుకాల్వను మండల అఖిలపక్ష నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సాగు నాట్లు వేసుకునే క్రమంలో కట్టుకాల్వ కూలిపోవడంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఈశ్వర్‌లింగం, హరి,వెంకన్న, కోటి, సత్యనారాయణ, సక్రు, రవి, ఎన్ శ్రీను, జగన్నాథం ఉన్నారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రేపు వైద్యశిబిరం

కొత్తగూడ : మండలంలోని పొగుళ్ళపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6న మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మానుకోట డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుశిక్షితులైన వైద్యులు శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈఅవకాశాన్ని కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ రమేష్‌నాయక్, ఎస్సైలు సతీష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కాల్వగట్టుపై ముళ్లకంచె తొలగించాలి

డోర్నకల్ : మండలంలోని వెన్నారం ఎస్సారెస్పీ కాల్వగట్టుకు ఇరువైపుల వేసిన ముళ్లకంచెను తొలగించాలని రైతుసంఘం మండల నాయకుడు జాగర్లముడి ప్రసాద్ కోరారు. డోర్నకల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నారం గ్రామానికి చెందిన కొప్పుల ఉప్పలయ్య, కనకయ్య, జక్కుల వెంకన్న కాల్వగట్టుపై ముళ్లకంచె వేయడం వల్ల రైతులు, పశువులు వ్యవసాయ సంబంధిత వస్తువులు పొలంలోకి తీసుకపోలేకపోతున్నారన్నారు. 2002 నుంచి ఇదే కాల్వగట్టు ద్వారా రైతులు పొలాలకు వెళ్తున్నారన్నారు. ఈవిషయంపై ఎస్సారెస్పీ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో బోయినపల్లి వెంకన్న, బత్తిని రమేష్, రాములు, ఉప్పలయ్య, మల్లయ్య, నలమాస నాగేశ్వర్‌రావు పసునూటి ఉపేందర్, బోయినపల్లి దేవేందర్ పాల్గొన్నారు.

18న రేషన్ డీలర్ల సదస్సు

డోర్నకల్: మండల కేంద్రంలోని బిషప్ అజరయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 18న బయ్యారం, గార్ల, కురవి, డోర్నకల్‌కు చెందిన రేషన్ డీలర్లకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

దంతాలపల్లి: మండల కేంద్రం శివారు బొడ్లాడ క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం రెండు బైక్‌లు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. బొడ్లాడ గ్రామానికి చెందిన ప్రభాకర్ బైక్‌పై మండల కేంద్రం నుంచి బొడ్లాడకు వెళ్తున్న క్రమంలో క్రాస్ రోడ్డు సమీపంలో వెనుక నుంచి వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. దీంతో ప్రభాకర్‌తో పాటు మరో బైక్‌పై వస్తున్న ఉపేందర్, అనుషకు స్వల్ప గాయాలైయ్యాయి. వారిని 108లో తొర్రూరు ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, ఇ. వెంకటేశ్వర్లు, ఈ.వెంకటేశ్వర్లు, బాలునాయక్, సాయిబాబా మానునాయక్, రాజ్‌కుమార్, శిరీష్, వైదేహి, శిరీష్‌కుమార్, వినీల్‌రెడ్డిలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు కవిత, పూర్ణిమ, వీరన్న, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు.

శనివారం డాక్టర్ మధుసూదన్‌రావు అందుబాటులో ఉంటారు.

\-మహబూబాబాద్ క్రైం

సీఎం కేసీఆర్‌ను పిచ్చాసుపత్రిలో చేర్పించాలి

మెడలో మద్యం సీసాలతో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వామపక్షాలు



గార్లలో మెడలో మద్యం సీసాలు వేసి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష నేతలు, కార్యకర్తలు

గార్ల : మద్యం మత్తులో కమ్యూనిస్టులపై మతి భ్రమించి మాట్లాడుతున్న సీఎం కేసీఆర్‌ను పిచ్చాస్పత్రిలో చేర్పించాలని ఆయన దిష్టిబొమ్మమెడలో మద్యం సీసాలు వేసి శుక్రవారం వామపక్ష పార్టీలు స్థానిక నెహ్రు సెంటర్‌లో బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేసీఆర్ చరిత్ర తెలియకుండా కమ్యూనిస్టులపై అక్కసు వెల్లగక్కడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ప్రపంచంలోనే పేరెన్నికగన్న కమ్యూనిస్టులను అధికార దురహంకారంతో దూషించడం కేసీఆర్ దొర పోకడకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈశ్వర్ లింగం, గిరి, హరి, సీపీఐ నాయకులు శ్రీనివాస్, వెంకన్న, జంపన్న, కోటి, ఎన్డీ నాయకులు జడ సత్యనారాయణ, సక్రు, మనోహర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు పాటించని కేసీఆర్


సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు సుధాకర్‌రెడ్డి

కురవి : ప్రతిపక్షాలను దుర్భాషలాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవిలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ మూడేళ్లపదవికాలంలో ప్రజలకు ఏంచేశారో చెప్పకుండా దాటవేస్తూ తిట్ల దండకం అందుకోవడం సమంజసం కాదన్నారు. కమ్యూనిస్టులను తిట్టడం అవివేకమన్నారు. ముఖ్యమంత్రి అసహనం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో ఎన్.సురేందర్‌కుమార్, నిలుగొండ నాగేశ్వర్‌రావు, కన్నె వెంకన్న, అప్పాల వెంకన్న పాల్గొన్నారు.

గ్రానైట్ రాళ్లుపడి వ్యక్తికి తీవ్రగాయాలు

డోర్నకల్ : మండలంలోని వెన్నారం గ్రామంలో తేజావత్‌రాజ్యపై గ్రానైట్ రాళ్ల పడి శుక్రవారం తెల్లవారుజామున తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నేగూడెం గ్రామానికి చెందిన రాజ్య కురవి మండలం కాంపెల్లికి చెందిన ప్రసాద్ దగ్గర పాలేరుగా పనిచేస్తున్నాడు. కాంపెల్లి వెళ్లాలని మన్నేగూడెం రోడ్డుకు చేరుకున్నాడు. మహబూబాబాద్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న గ్రానైట్ లారీ నుంచి ప్రమాదవశాత్తు రాళ్ల రాజ్యపై పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఘర్షణలో గాయపడిన బాలుడి మృతి



మృతిచెందిన శ్రావణ్

మరిపెడ : మండలంలోని తాళ్లవూకల్ శివారు రేఖ్యా తండాలో గత నెల 12వ తేదిన జరిగిన ఇరువర్గాల ఘర్షణలో గాయపడిన బానోతు మాత్రు కుమారుడు శ్రావణ్ (10) గురువారం రాత్రి మృతి చెందాడు. సీఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. రేఖ్యా తండాకు చెందిన బానోతు లక్ష్మా, బానోతు రెడ్డి, లక్ష్మణ్, హోలీ, రేఖ్యా, బానోతు లింగ్యా కుటుంబాల మధ్య వ్యవసాయ భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈఘర్షణలో వారు రాళ్లు రువ్వుకున్నారు. ఆక్రమంలో మాత్రు కుమారుడు శ్రావణ్‌కు రాళ్లు తగిలి తీవ్రగాయాలయ్యాయి. దీంతో మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఖమ్మం, అక్కడి నుంచి హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పోందుతు గురువారం మృతి చెందినట్లు సీఐ తెలిపారు. కాగా లక్ష్మా, రెడ్డి, లక్ష్మణ్, హోలీ, రేఖ్యాలపై కేసు నమోదు చేశామన్నారు.



పీహెచ్‌సీలు కొత్త సమస్యలు పాత

- జిల్లాలో 3 పీహెచ్‌సీల్లో సమస్యల పాగా
- 10 పోస్టులు మంజూరైనా జరగని నియామకం
- జీవో నెంబర్ 70ను అమలుచేయని సర్కారు
- పోస్టుల భర్తీపై ఆర్థికశాఖ మీనమేషాలు



హన్మకొండ అర్బన్

జిల్లాలోని కొండపర్తి, సిద్ధాపూర్, పైడిపల్లిలకు కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరైనప్పటికీ సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రాలు ఆశించిన లక్ష్యాన్ని ఛేదించలేక కునారిల్లుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం కొత్త పీహెచ్‌సీల నిర్వహణా లోపాలను వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వాకాటి కరుణ ప్రస్తుతం రాష్ట్ర కుటుంబ, సంక్షేమశాఖ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. నూతన పీహెచ్‌సీలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కమిషనర్ కరుణ దృష్టికి తీసుకెళ్లి, వాటి అభ్యున్నతికి చొరవ చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది.

శాశ్వత ప్రాతిపదికన భర్తీకి ఆదేశాలు..


ఇప్పటికే జిల్లాలోని 11 పీహెచ్‌సీలతో పాటు కొత్తగా ఏర్పడిన కొండపర్తి, సిద్ధాపూర్, పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భవనాల నిర్మాణం పూర్తయింది. ఒక్కో కొత్త పీహెచ్‌సీకి 10 మంది సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 70ని గత మే 3న విడుదలచేసింది. అయినా పోస్టుల భర్తీలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. కొత్త పీహెచ్‌సీలకు శాశ్వత ప్రాతిపదికన పోస్టులు కేటాయించి, భర్తీ చేపట్టాలని జీవో నంబర్ 70లో పేర్కొన్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. కొత్త పీహెచ్‌సీలకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టకూడదని సూచిస్తూనే, నూతన పీహెచ్‌సీలకు ఒక్కోదానికి 10 పోస్టులను మంజూరు చేశారు. ఈవిషయం తెలిసినా ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది.

> **జీవో 70 ఏం చెప్పిందంటే..**
> "రాష్ట్రంలో ఏర్పడిన ఒక్కో కొత్త పీహెచ్‌సీకి 10 మంది వైద్య సిబ్బందిని కేటాయించాలి. శాశ్వత ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేపట్టాలి."

కమిషనర్ కరుణ దృష్టికి..

కొత్త పీహెచ్‌సీలకు మందుల బడ్జెట్ కేటాయింపులు ఇంకా ప్రారంభం కాలేదు. కొత్త పోస్టుల భర్తీ ప్రక్రియ ఎవరు చేపట్టాలనే దానిపై పై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించలేదు. దీంతో నియామక ప్రక్రియలో తాత్సారం జరుగుతున్నట్లు సమాచారం. జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర కుటుంబ, సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ దృష్టికి ఎమ్మెల్యే రమేష్ కొత్త పీహెచ్‌సీల సమస్యను ఇటీవల తీసుకెళ్లారు. అదేవిధంగా ఐనవోలు ఎహెచ్‌సీలని 24 గంటల ఆస్పత్రిగా ఉన్నతీకరించాల ని విజ్ఞప్తి చేశారు.

> **ఆర్థికశాఖ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాం**
>
> 
>
> అర్బన్ జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు త్వరలోనే భర్తీకానున్నాయి. కొత్త పీహెచ్‌సీలకు కూడా డాక్టర్లు రాబోతున్నారు. ఇన్ సర్వీస్‌లో పీజీ పూర్తి చేసిన వైద్యులు త్వరలో పోస్టింగ్‌లు పొంది జిల్లాకు రానున్నారు. కొత్త పీహెచ్‌సీల పోస్టులు ఆర్థిక శాఖ అనుమతి లభించగానే భర్తీ అవుతాయి.
>
> - హరీష్‌రాజ్, డీఎంహెచ్‌వో డాక్టర్



నిధులు సరే.. పోస్టుల భర్తీ ఎప్పుడు?

ఐనవోలు

ఐనవోలు మండలం(ప్రస్తుతం) కొండపర్తిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాన్ని సుమారు రూ.40 లక్షలతో నిర్మించారు. అదే విధంగా పైడిపల్లి, సిద్ధాపూర్ పీహెచ్‌సీలను నిర్మించారు. ఇలా వరంగల్ ఉమ్మడి జిల్లాలో 18, రాష్ట్ర వ్యాప్తంగా 54 పీహెచ్‌సీల నిర్మాణాలు జరిగాయి కానీ వాటికి పోస్టులను మంజూరు కాలేదు. మౌలిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేసింది. ఒకొక్క పీహెచ్‌సీకి 2 డాక్టర్ పోస్టులు(మెడికల్ ఆఫీసర్లు), 2 స్టాఫ్ నర్సులు, 1 సీహెచ్‌వో, 1 ఎంపీహెచ్‌ఈవో/సీహెచ్‌ఎన్, 1 ఫార్మసిస్ట్, 1 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు కేటాయించారు.

దీనిపై ప్రభుత్వం జీవోను విడుదల చేసినా పోస్టుల భర్తీ ప్రక్రియ కార్యరూపం దాల్చడం లేదు. మరోవైపు కొత్త పీహెచ్‌సీల మందుల బడ్జెట్‌ను సైతం ఇతర పీహెచ్‌సీలకు మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.



> **త్వరలోనే నియామకాల ప్రక్రియ**
> నా నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన 3 పీహెచ్‌సీలలో వైద్యుల నియామకంపై అసెంబ్లీలో ప్రస్తావించాను. ఈ విషయాన్ని రెండు రోజుల క్రితమే ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వాకాటి కరుణ దృష్టికి తీసుకెళ్లాను. సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీ చేయాలని కోరాను. ఆసుపత్రులకు కావాల్సిన మెటీరియల్ సిద్ధంగా ఉంది. త్వరలోనే నియామకాలు పూర్తవుతాయని ఆశిస్తున్నాను.
>
> - అరూరి రమేష్, ఎమ్మెల్యే వర్ధన్నపేట

- ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు బ్రేక్ • స్టేటస్ కో ఇచ్చిన ఉమ్మడి హైకోర్టు
- జిల్లాలో ఉపాధ్యాయుల నిర్వేదం • ఈ ఏడాది పదోన్నతులు ప్రశ్నార్థకమే...?

పంతుళ్ల పదోన్నతుల ఆశలపై నీళ్లు..



వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంతుళ్ల ఆశలపై మళ్లీ నీళ్లు చల్లినట్లయింది. పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకే సర్వీస్ నిబంధనల కింద పదోన్నతులు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నంపై రాష్ట్ర ఉమ్మడి హైకోర్టు జూలై 31న స్టే ఇచ్చింది. సవరించిన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా యధాతథస్థితి (స్టేటస్‌కో) కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఆగస్టు చివరి వారంలో గాని, దసరా ముందు గాని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం అవుతుందనే సంబరం సన్నగిల్లింది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వేదంలో పడ్డారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై రాష్ట్రపతి ఆమోదముద్రతో సంతోషంగా ఉన్న ఉపాధ్యాయుల్లో హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కోతో అయోమయ పరిస్థితి నెలకొంది. వివరాలివీ..

జాప్యమే కారణమా ?

ఏకీకృత సర్వీస్ రూల్స్ రాష్ట్రపతి ఆమోదముద్ర జూన్ 22న పడింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై విధివిధానాలు రూపొందించడంలో జాప్యం చేయడం వల్లనే ఈ రోజు హైకోర్టు స్టేటస్ ఇచ్చిందని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే విధివిధానాలు రూపొందించి ఉపాధ్యాయులకు పదోన్నతులు తద్వార బదిలీలు చేపడితే పరిస్థితి ఇలా ఉండేది కాదని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధచూపి కోర్టులో బలమైన వాదనలు వినిపించి స్టేటస్ కోను ఎత్తివేయించి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

మొత్తం 13వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో 2వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండగా 11 వేల మంది పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఉన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్ ఉత్తర్వులు అమలు అయితే వీరిలో 10 నుంచి 20 శాతం మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది. కానీ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసినందుకు వీరి ఆశలకు గండి పడింది.

ఈ ఏడాది పదోన్నతులు ప్రశ్నార్థకమే ?

హైకోర్డు స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వడంతో ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మరోసారి బ్రేక్ పడింది. దీంతో ఉమ్మడి సీనియారిటీ జాబితా ఆధారంగా పదోన్నతులు పొందుదామని ఆశపడ్డ ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రేపోమాపో విద్యాశాఖ సర్వీసు నిబంధనల ఉత్తర్వులు జారీచేస్తుందని, దసరాలోపు పదోన్నతులు వస్తాయని ఎదురుచూస్తున్న తరుణంలో హైకోర్టు ఆదేశంతో సర్వీస్ రూల్స్ జీవో జారీకి బ్రేక్ పడింది. కేసు విచారణ పూర్తయ్యేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంటో ఈ విద్యా సంవత్సరంలో పదోన్నతుల ప్రక్రియ జరిగేలా కనిపించడం లేదు.



> **స్టేటస్ కో ఎందుకు ?**
> ఏకీకృత సర్వీస్ నిబంధనల కోసం రాష్ట్రపతి ఆమోదముద్ర వేసి జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి)కి విరుద్ధంగా రాష్ట్రపతి ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆమోదించారని దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. దీంతో ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని అప్పటి వరకు యథాతథ స్థితి కొనసాగించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

> **ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
>
> 
>
> పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు హైకోర్టు ఇచ్చిన స్టేటస్‌కోపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కోర్టు స్టేటస్‌కోను ఈ నెలాఖరు వరకు ఎత్తివేస్తుంది. ప్రభుత్వం సెప్టెంబర్‌లో విధివిధానాలు రూపొందించి దసరా ముందు పదోన్నతులు, బదిలీలు చేపడుతుంది. ఈ మేరకు మరో అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డితో హైకోర్టులో వాదన వినిపించాల్సిందిగా పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటాం.
>
> - పింగిళి రాంరెడ్డి, అధ్యక్షుడు, పీఆర్‌టీయూ వరంగల్ అర్బన్ జిల్లా

> **ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి**
>
> 
>
> ఏకీకృత సర్వీస్ రూల్స్ విధివిధానాలు రూపొందించి అమలు పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి. అదే విధంగా స్టేటస్‌కోను ఎత్తివేయించేందుకు ప్రభుత్వం కృషిచేయాల్సి ఉంది. అలాగే ఉపాధ్యాయ సంఘాలు సంఘటితంగా కోర్టులో న్యాయపోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే సమస్య కోర్టు వరకు వెళ్లింది కాబట్టి ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది.
>
> - తాటిపెల్లి లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డీటీఎఫ్



> **రాష్ట్రపతి ఉత్తర్వులు, అభ్యంతరాలు**
> రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి)కి విరుద్ధంగా ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆమోదించారని, చట్టసభల్లో 2/3 మెజారిటీ లేక పోవడం కారణంగా చూపుతూ కోర్టులో ప్రభుత్వ ఉపాధ్యాయులు పిటిషన్ వేయడంతో వాదన అనంతరం కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులను జారీచేసింది.

> **స్టేటస్‌కో తాత్కాలికమే...**
>
> 
>
> ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై హైకోర్టు ఇచ్చిన స్టేటస్‌కో తాత్కాలిమే. దీనిపై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే ప్రభుత్వం చొరవచూపి సత్వరమే పూర్తి వివరాలతో కోర్టులో వాదనలు వినిపించి స్టేటస్‌కోను ఎత్తివేయించాలి. ఆ తర్వాత వెనువెంటనే వేగంగా విధివిధానాలు రూపొందించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి.
>
> - బద్దం వెంకటరెడ్డి, అధ్యక్షుడు, టీఎస్‌యూటీఎఫ్, వరంగల్ అర్బన్ జిల్లా



హద్దులు నిర్ణయించని లక్ష్మీపురం లోని ఊర చెరువు

చెరవులు

నేటికీ సరిహద్దులు, దిమ్మెలు కరువు

అన్యాక్రాంతమవుతున్న చెరువులు • పట్టించుకోని అధికారులు

పరకాల రూరల్ (వరంగల్ రూరల్ జిల్లా)

చెరువులు, కుంటల అక్రమాల పరంపర కొనసాగుతూనే ఉంది. వరంగల్ రూరల్ జిల్లావ్యాప్తంగా చెరువుల పూడికతీత కోసం ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని అమలులోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఎక్కడ కూడా అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోయారు. రెవెన్యూ యంత్రాంగం, నీటి పారుదల శాఖ గానీ, అడ్డుకట్ట వేయకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా చెరువులు, కుంటల్లో శిఖం భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.

ఈ విషయంపై పలుమార్లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు.

రైతుల భాగస్వామ్యమేది..

మిషన్ కాకతీయలో రైతులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావించింది. జిల్లాలోని ఒక్కో చెరువు కింద సాగు చేసే ఆయకట్టు అన్నదాతలతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారి సలహాలు, సూచనలు పాటించాలని కోరింది. ఏమైనా మార్పులు, చేర్పులు చెబితే పాటించాలని గుత్తేదారులకు నిబంధన ఉంది. కానీ, ఎక్కడ కూడా కమిటీలు వేసిన దాఖలాలు లేవు. దీనిపై అధికారులను అడిగితే పని ఒత్తిడి ఎక్కువ ఉందని, కర్షకులతో కమిటీలు వేసే సమయం ఎక్కడ ఉందని పెదవి విరుస్తున్నారు.

కనిపించని బోర్డులు..

పనులు చేపట్టే ప్రతి చెరువు వద్ద సమగ్ర వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. మొదట్లో చేపట్టిన కొన్ని చెరువులకు తప్ప ప్రస్తుతం ఎక్కడ పెట్టడం లేదు. ఫలితంగా ప్రజలకు అది ఏదశలో ఉన్న చెరువో తెలియడం లేదు. ఎన్ని నిధులు మంజూరయ్యాయో తెలిస్తే అవినీతిని, నాణ్యత ప్రమాణాలను గుర్తించడానికి వీలుంటుంది. జిల్లాలో ఎక్కడా అలాంటి బోర్డులు ఏర్పాటు చేయలేదు. సంబంధిత అధికారులు సైతం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

పట్టించుకోని అధికారులు..

మిషన్ కాకతీయ మూడో దశ కింద ఉమ్మడి ఐదు జిల్లాలో 757 చెరువుల పునరుద్ధరణ పనులకు ఇప్పటి వరకు 489 పునరుద్ధరణ పనులే మొదలయ్యాయి. మిగతావన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయని చెబుతున్నా అసలు కారణం వేరే ఉంది. ఎమ్మెల్యేలే స్వయంగా ప్రారంభిస్తామని చెబుతున్నారు. వారికి తీరిక లేనందునే పనులకు మోక్షం కలుగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

> **ఇవీ నిబంధనలు..**
> మిషన్ కాకతీయలో భాగంగా రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ సంయుక్తంగామొదట చెరువుల సర్వే పనులను చేపట్టాలి. ఈసర్వే సమయంలో చెరువులకు ఫుల్ లెవల్ ట్యాంక్(ఎఫ్‌టిఎల్) కొలతలు నిర్ణయించి, సరిహద్దు దిమ్మెలు ఏర్పాటు చేసి చెరువులకు రక్షణ కల్పించాలి. ఆ తర్వాతే పనులు చేపట్టాలి. కాగా సర్వేకు రెవెన్యూ శాఖ సిబ్బంది, నీటి పారుదల శాఖ సిబ్బంది కలిసి వెళ్లిన దాఖలు జిల్లాలో ఎక్కడా లేవు. ఇదిలాఉంటే కొన్ని చెరవులు పనులు పూర్తైనా, మరికొన్ని చెరువులు పనులు కొనసాగుతున్న నేటి వరకు కూడా ఏ ఒక్క చెరువు కూడా హద్దులు నిర్మించలేదు. దీంతో చెరువులన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి.

జిల్లాలో చెరువుల ఆక్రమణ ఇలా..

వరంగల్ రూరల్ జిల్లా వ్యాప్తంగా వేలాది చెరువులు ఉన్న ఏ ఒక్క చెరువుకు కూడా హద్దులు నర్ణయించకుండా అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆక్రమణకు గురైన చెరువుల వివరాలు మండలాల వారీగా ఇలా..

- **రాయపర్తి:** బండుపల్లికుంట, బూర్గపల్లిలోని ఎర్రకుంట, గన్నారంలోని గుర్రంమడుగు, కేశపురంలోని తీగలచెరువు, కొండూరులోని కొమటికుంట, కొత్తూరులోని బంజారకుంట, మొరిపాలలోని లింగాలకుంట, రాయపర్తిలోని దొరచెరువు, తిమ్మరాయపల్లిలోని మంగళి పాపయ్యకుంట.
- **వర్ధన్నపేట :** చెన్నారం గ్రామంలోని ఊరచెరువు, దమ్మన్నపేటలోని పెద్దచెరువు, ఎల్లండలోని ఆంధ్రవారికుంట, కొత్తపల్లిలోని గంగాదేవికుంట, నల్లబెల్లిలోని పెద్దచెరువు, ఉప్పరపల్లిలోని ముగ్ధం చెరువు, వర్ధన్నపేటలోని ఏదులకుంట.
- **సంగెం:** చింతలపల్లి గ్రామంలోని తాళ్లచెరువు, ఎల్గూర్ రంగంపేటలోని పెద్ద చెరువు, గవిచెర్లలోని వెంగల్‌కుంట, సంగెంలోని ఆరెళ్ల కుంట, పర్వతగిరి మండలంలోని సోమవారం గ్రామంలోని మాలకుంట, వడ్లకొండలోని కొమటికుంట, ఏనుగుల్‌లోని బోగినికుంట, చింతనెక్కొండలోని అర్ధసముద్రం కుంట.
- **గీసుగొండ :** ధర్మారంలోని తాళ్లచెరువు.
